ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 26 | శనివారం 25 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +





మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

# రెప్పపాటులో బుగ్గిపాలు

## తీవ్ర విషాదం మిగిల్చిన ప్రయాణం

- కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం..
- మంటల్లో కాలి బూడిదయిన ప్రైవేటు బస్సు..
- ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి...
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు..
- ఆస్పత్రిలో చికిత్స
- ప్రధాని, ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి...





**కర్నూలు, / ఆదోని, అక్టోబర్ 24 :**

కొన్ని గంటల్లో గమ్యస్థానానికి చేరాల్సిన ప్రయాణం మృత్యు ఒడిలోకి చేర్చింది. హైదరాబాదు నుంచి బెంగుళూరుకు బయలుదేరిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు 95 కిలోమీటర్ల స్పీడులో ప్రయాణిస్తోంది. బస్సులో వున్న ప్రయాణీకు లందరూ నిద్రకు ఉపక్రమిస్తున్నారు. అంతలోనే ఓ కుదుపు. ఏం జరిగిందో తెలుసుకునే లోపే అగ్నికి ఆహుతై సుమారు 19 మంది సజీవ దహనం అయ్యారు. బస్సులో అప్రమత్తమైన 22 మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆ మృత్యు ప్రయాణం నుంచి బైటపడ్డారు. దగ్ధమైన వారిలో నెల్లూరుజిల్లాకు చెందిన భార్యా భర్త, ఇద్దరు చిన్నారులు మొత్తం నలుగురూ బూడిదయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటిక అవుతుందని... అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. ఈ మృత్యు ప్రయాణం..

2లో

## ప్రధాని దిగ్భ్రాంతి




ఈ ఘోర బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు చొప్పున పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి పరిహారం ప్రకటించారు.

## బస్సు దుర్ఘటనపై సీఎం సీరియస్

### ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు
### అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్
### బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

**దుబాయ్, అక్టోబర్ 24 :**

కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు



2లో

## అడవులు జాతి సంపద

- అడవులు ఆక్రమిస్తే చర్యలు
- శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తాలి..
- దేశానికే కలపను రాష్ట్రం నుంచి అందిద్దాం..
- ఎకో టూరిజంతో గిరిజన యువతకు ఉపాధి..
- అటవీశాఖ సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం...
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాన్..



**అమరావతి, అక్టోబర్ 24 :**

'అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు తావుండదు. రాజీకి తావుండదు. అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడవుల రక్షణ విషయంలో మార్గదర్శకం చేస్తున్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది,


2లో

## వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు

### డయ్యూ డమన్లో రిజిస్ట్రేషన్.ఆల్టరేషన్ సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు..తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా

**హైదరాబాద్, అక్టోబర్ 24 :**

కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారీయరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది.




2లో

## ఎన్డీఏ అంటే వికాసం

### ఇండియా కూటమి వినాశనం
### బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు



**పాట్నా, అక్టోబర్ 24 :**

బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు.

మిగతా 2లో

# బస్సు ప్రమాదంలో 19మంది మృతి

- మృతుల్లో ఇద్దరు చిన్నారులు..
- క్షతగాత్రులకు మంత్రుల పరామర్శ..
- మృతుల కుటుంబాలకు 5లక్షలు...
- క్షతగాత్రులకు 2లక్షలు పరిహారం..
- డీఎన్ ఏ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత..
- డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు..
- వివరాలు వెల్లడించిన హెూం మంత్రి.....





**కర్నూలు, అక్టోబర్ 24 :**

బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారనివివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

మిగతా 2లో

## స్లీపర్ బస్సుల్లో తరచూ ప్రమాదాలు

### ఇటీవలే రాజస్థాన్‌లో ఇలాంటి ఘోరమే... స్లీపింగ్ సిస్టమ్‌తో ప్రమాదం నుంచి బయటపడలేని వైనం...



2లో

**హైదరాబాద్, అక్టోబర్ 24 :**

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు

# రెప్పపాటులో బుగ్గిపాలు... 19 మంది సజీవ దగ్ధం

(మొదటి పేజీ (తరువాయి)

శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు

బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

**గొల్లరమేశ్ కుటుంబం సజీవదహనం**


కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ ప్రమాదంలో గొల్ల రమేశ్ (35), ఆయన భార్య అనూష (30), కుమార్తె మన్విత (10), కుమారుడు మనీశ్ (12) మృతి చెందారు. బంధువులు ఘటనా స్థలికి చేరుకున్నారు.

**పొగ కమ్ముకోవడంతో స్పృహ కోల్పోయి ఉంటారు**

ర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తీరును ఫోరెన్సిక్ నిపుణుడు అలీఖాన్ విశ్లేషించి పలు వివరాలు వెల్లడించారు. బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడం వల్ల బైక్ నుంచి లీక్ అయిన పెట్రోల్‌తో మంటలు చెలరేగి ఉంటాయన్నారు. అయితే బస్సులోని కార్గో అంటుకోవడం వల్లే మంటలు ఎక్కువగా వ్యాపించి ఉండొచ్చని తెలిపారు. బస్సులో చోటు తక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు బయటకు రావడానికి ఎక్కువగా అవకాశం ఉండదన్నారు. పాలీయూరీతిన్ ఫోమ్ కాలడం వల్ల విషపూరిత పొగ వ్యాపించి ప్రయాణికులు స్పృహ కోల్పోవచ్చన్నారు. అందువల్ల చాలా మంది ప్రయాణికులు అక్కడే అగ్నికి ఆహుతై ఉంటారని అలీఖాన్ విశ్లేషించారు.

**కావేరీ యాజమాన్యంతో పాటు డ్రైవర్‌పై కేసు**

కర్నూలు జిల్లా బస్సు దహన ఘటనకు సంబంధించి కావేరీ ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై



కర్నూలు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు పెట్టారు. ఇప్పటికే ఆ బస్సుకి చెందిన ఒక డ్రైవర్ శివ నారాయణ పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే, పరారీలో మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య ఉన్నారు. ముత్యాల లక్ష్మయ్యపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికుల మృతికి కారణమయ్యారని కావేరి బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై పోలీసులు కేసులు పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా డీఐజీ కోయ ప్రవీణ్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. బస్సు ప్రమాద ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీరని విషాదాన్ని నింపింది.

# బస్సు ప్రమాదంలో 19మంది మృతి.. హోంమంత్రి

(మొదటి పేజీ (తరువాయి)

హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.




# స్లీపర్ బస్సుల్లో తరచూ ప్రమాదాలు

(మొదటి పేజీ (తరువాయి)

సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. 300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది.

అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు



చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

# గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఏపీ

## సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిశ్యత్తు..బిజినెస్ కౌన్సిల్‌లో మంత్రి లోకేష్

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

### చేతనైతే అసెంబ్లీలో వచ్చి మాట్లాడు జగన్..

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. జగన్ మోహన్ రెడ్డి ఏపీ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని హెచ్చరించారు. తాడేపల్లిలో కూర్చొని బీరాలు పలకడం కాదన్నారు. సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని సూచించారు. బాలకృష్ణ గురించి అభ్యతరకరంగా జగన్ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. మంత్రి కొలుసు పార్థసారథి. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ..డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు. జగన్ హయాంలో ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని నిలదీశారు.





# బస్సు దుర్ఘటనపై సీఎం సీరియస్

(మొదటి పేజీ (తరువాయి)

చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# అడవులు జాతి సంపద

(మొదటి పేజీ (తరువాయి)



అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాల'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, అప్పటి వ్యవస్థలో అధికారులు ఎందుకు మిన్నకుండిపోయారో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారు. కృష్ణా జిల్లా కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.

# వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు

(మొదటి పేజీ (తరువాయి)

తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేష్రన్ చేయించింది.

# ఎన్డీఏ అంటే వికాసం.. నడ్డా

(మొదటి పేజీ (తరువాయి)

విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# నేడు నాగుల చవితి

## పుట్టలో పాలు పోయడం ఆచారం

**పుట్టపర్తి, అక్టోబర్ 24 :**



హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్టాల్లో్ర కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వైకాపా ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ..**

**తాడిపత్రి, అక్టోబర్ 24:**
పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైకాపా ప్రజా ఉద్యమం పోస్టర్లను మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీ పోస్టర్లను విడుదల చేశానని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమంలో ప్రజలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర జవాన్ అమర్నాథ్‌కి నివాళులు

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి, అక్టోబర్ 24:**
అమరుడైన సిఐఎస్ఎఫ్ జవాన్ అమర్నాథ్ భౌతికాయానికి శుక్రవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద వడుగూరు మండల పరిధిలోని అప్పెచర్ల గ్రామానికి చెందిన సిఐఎస్ఎఫ్ జవాన్ అమర్నాథ్ హైదరాబాద్ లోని మిలిటరీ హాస్పిటల్ నందు రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. జవాన్ అమర్నాథ్ భౌతికాయాన్ని శుక్రవారం అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామం అప్పెచర్లకు తీసుకురాగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ జవాన్ అమర్నాథ్ మృతి చెందిన వెంటనే అవయవ దానం చేసి దుఃఖంలో కూడా తమ త్యాగనిరతని నిరూపించుకున్నారని తెలిపారు. మరొకసారి కుటుంబ సభ్యుల త్యాగాన్ని గుర్తు చేసుకొని కొనియాడారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## నిట్టూరు ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

**అడిషనల్ పీడీ.విజిలెన్స్ అధికారులు..**

**యాడికి, అక్టోబర్ 24 :**
నిట్టూరు ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామిపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శుక్రవారం అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి. విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు. మొహమ్మద్ ఫరివేజ్ యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం విచారణ చేపట్టారు. నిట్టూరు ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి పనులు చేపట్టడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి చేపట్టిన పనులు గురించి అడిగి తెలుసుకున్నారు అయితే రికార్డులు అన్ని బాగున్నాయని పడులు ఎందుకు చేపట్టలేదని అడగగా ఫీల్డ్ అసిస్టెంట్ నేను పని చేపట్టడానికి ఎంబుక్ తీసుకురాలని అధికారులు వద్దు అనడంతో పని చేపట్టలేదని వారు సమాధానం ఇచ్చారు. ఇప్పటినుండి జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు సక్రమముగా చేపట్టాలని అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కి తెలిపారు వాటితోపాటు గ్రామంలో చేపట్టిన పనులు గురించి అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అలాగే పాడి రైతుల కొట్టం కోసం రైతులు 48 మంది మండలంలో కొట్టం వేసుకున్నవారికి కొందరికి డబ్బులు పడగా మరికొందరికి కొంచెం పడినాయి 13 మందికి అసలు పడకపోవడంతో వీటిపై అధికారులు దృష్టికి తీసుకొనిపోవడం జరిగినది అలాంటి వారిని కూడా పశువుల షెడ్డు వేసుకున్న అందరికీ డబ్బులు వేశామని అధికారులు తెలిపారు. ఇక ఎవరికైనా పశువుల షెడ్డు వేసుకొని డబ్బులు రానివారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి. విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు. మొహమ్మద్ ఫరివేజ్ ఎంపీడీవో వీరరాజు, ఏపీవో మద్దిలేటి పాల్గొన్నారు.



నిట్టూరు ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామిని విచారిస్తున్న అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు. రంగస్వామి నుంచి పత్రం తీసుకుంటున్న దృశ్యం

## భస్మాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, అక్టోబర్ 24:**
కార్తీకమాసం ఉత్సవాలలో భాగంగా మూడవ రోజున శుక్రవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి భస్మాలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు, దశావిధ హారతులు ఇచ్చారు. అనంతరం భస్మంతో పాటు తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించి భస్మాలంకరణలో భక్తులకు నేత్రానందంగా దర్శనమిచ్చారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారు కార్తీకమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.



ప్రత్యేకాలంకరణలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి
భస్మాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో విశ్రాంత పోలీస్ అధికారి

**రూ. 65 వేలు ఫోన్ పే చేసి మోసపోయిన వైనం..
పోలీసులకు ఫిర్యాదు..
సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త...
యస్ఐ శివ..**

**బెళుగుప్ప, అక్టోబర్ 24:**
బెళుగుప్పకు చెందిన విశ్రాంతి పోలీస్ అధికారి నారాయణస్వామి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి బెళుగుప్ప పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి మాట్లాడుతున్నానంటూ విశ్రాంతి పోలీస్ అధికారి నారాయణస్వామికి ఫోన్ చేసి, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి కూతురు యాక్సిడెంట్ అయిందని బెంగళూరు హాస్పిటల్లో ఉందని అర్జెంటుగా 65 వేలు ఫోన్ పే చేయాలని, పోలీస్ కానిస్టేబుల్ వెంట నగదు ఇచ్చి పంపిస్తున్నానని చెప్పి 7382997595 ఫోన్ నుండి ఫోన్ కాల్ చేసాడన్నారు. విశ్రాంతి పోలీస్ అధికారి నారాయణస్వామి పోలీస్ శాఖ కు చెందిన వ్యక్తి కావడంతో నిజంగానే ప్రమాదం జరిగిందని బావించి అతను చెప్పిన ఫోన్ నెంబర్ 8796635305(కమలేష్ గోకుల్)కి 65 వేలరూపాయలు ఫోన్ పే చేశారన్నారు. ఎంత సేపటికి పోలీస్ కానిస్టేబుల్ డబ్బులు తీసుకొని రాకపోవడంతో అనుమానం రావడంతో నారాయణస్వామి స్టేషన్ కు వచ్చి విచారించగా ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి అనే అధికారి లేదని తెలపడంతో రిటైర్డ్ పోలీస్ అధికారి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మోసపోయానని ఖంగుతిన్నాడు.దింతో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదచేసాడని పోలీసులు తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శివ విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని నెంబర్ నుంచి మీ అబ్బాయికి యాక్సిడెంట్ అయిందని, హాస్పిటల్లో ఉన్నాడని పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, మీ ఫోన్ కు ఓటీపీ వచ్చిందని ఆ ఓటీపీని చెప్పాలని ఎవరి నుంచి అయినా ఫోన్లు వచ్చినా నమ్మి డబ్బులు వేయడం చేయకూడదని, మొబైల్ ఫోన్లకు వచ్చిన ఎటువంటి లింకులను కూడా ఓపెన్ చేయకుండా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతులో మోసపోవద్దని, అంతేకాక బెళుగుప్ప గ్రామంలో విశ్రాంతి పోలీస్ అధికారి నారాయణస్వామితోపాటు మరికొంతమంది ఎరువుల దుకాణదారుడు, చెప్పుల షాపు యజమాని, మెడికల్ షాప్ యజమానికి కూడా ఈ ఫోన్ నెంబర్ నుండి ఫోన్ కాల్స్ వచ్చాయని వారు స్పందించకపోవడంతో వారు సైబర్ నేరగాళ్ల ఉచ్చు నుంచి తప్పించుకోవడం జరిగిందని ఎస్ఐ శివ తెలిపారు. కావున ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరగాళ్ల తో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్ఐ శివ

# బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

**మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందించాలి
ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం..**

**పెద్దపప్పూరు, అక్టోబర్ 24 :**
కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం కోరారు. క్షతగాత్రులకు మెరుగైన ఉచిత వైద్య సహ అందించాలన్నారు. బస్సు ప్రమాదం మృతులకు ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గాయపడిన వారికి మెరుగైన ఉచిత వైద్య సహాయం అందించాలని కోరారు. ఫిట్నెస్, ఇన్సూరెన్స్ వంటి అత్యంత ముఖ్యమైన ధృవపత్రాల గడువు తీరిపోయిన బస్సులో ప్రయాణికులను తరలించడానికి, రహదారులపై తిరిగేందుకు అధికారులు అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా గడువు ముగిసిన అనుమతులతో ప్రైవేట్ బస్సు రోడ్డుపైకి రావడానికి కారకులైన అధికారులపై ప్రభుత్వం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. రవాణా శాఖ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. బస్సుల నిర్మాణంలో నాసిరకం మెటీరియల్ వాడడం, స్పీడు నియంత్రణ లేకపోవడం, తరచుగా ఆర్టిఎ అధికారులు తనిఖీలు చేయకపోవడం వంటి కారణాలు ప్రమాద తీవ్రతకు అద్దంపడుతున్నాయన్నారు. బస్సు ప్రమాదం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ కార్యకర్తలు తలారి రంగ, గుర్రం మల్లికార్జున, చింతా రామకృష్ణ, వడ్డీ అంజనప్ప, కురువ నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం

# కనేకల్ మండల ప్రభుత్వ ఖ్వాజీగా మహమ్మద్ జావిద్ నియామకం

**కనేకల్, అక్టోబర్ 24 :**
కనేకల్ మండలానికి ప్రభుత్వం నూతన ఖ్వాజీగా మహమ్మద్ జావిద్‌ను నియమించింది. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా మహమ్మద్ జావిద్ నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ముస్లిమ్స్ వివాహాలకు ప్రభుత్వం నియమించిన క్వాజి లు వివాహాలు నిర్వహిస్తారన్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి ముస్లిం సోదరులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు వీరికి ప్రభుత్వం తరపున వేతనం సైతం అందుతుందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఎమ్మెల్యేకు శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ముస్లింలకు టిడిపి ప్రభుత్వం అండగా నిలవడం గర్వించదగ్గ విషయమని ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాలెప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనంద రాజ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాంద్ భాషా మాజీ ఎంపీపీ మహబూబ్ సాబ్, విశ్రాంత ఉపాధ్యాయుడు హుస్సేన్ సాబ్, చెరువు అధ్యక్షుడు బిటి రమేష్,చంద్రశేఖర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



ఖ్వాజికి నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

# వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ కోసం పిలుపు

**వికసిత్ భారత్ -2047 ..
బిల్డథాన్ భారత్ -2025 ..
జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ ..**

**తాడిపత్రి, అక్టోబర్ 24:**
భారత దేశవ్యాప్తంగా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు జాతీయస్థాయిలో వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ రూపుదిద్దుకున్న ఒక అద్భుత కార్యక్రమని, ఇందులో దేశంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల నుండి సుమారు కోటి మంది విద్యార్థులు సైన్స్ బిల్డథాన్‌లో పాల్గొనాలని, అది ఒక చరిత్రగా నిలిచిపోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. అనంతపురంలోని జేఎన్టీయూ రోడ్ లోని జిల్లా సైన్స్ సెంటర్‌లో శుక్రవారం బిల్డథాన్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 13వ తేదీ వరకు పాఠశాలలు బిల్డథాన్ వెబ్సైట్ నందు నమోదు కావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో టీమ్స్ ను క్రియేట్ చేసి నమోదు చేయాలని, విద్యార్థులు అక్టోబర్ 31 లోగా తమ కొత్త ఆలోచనలనుగాని ప్రోటో టైప్ ను గాని వెబ్సైట్లో సమర్పించాలన్నారు. వాటిలో జిల్లా స్థాయిలో 1000 ప్రాజెక్టులను సెలెక్ట్ చేసి రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో రెండు వందల ప్రాజెక్టులను సెలెక్ట్ చేసి, జాతీయస్థాయికి పరిశీలన కోసం పంపబడతాయన్నారు. జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులకు కోటి రూపాయల పురస్కారం అందజేస్తారన్నారు. ఇందులో భాగంగా మన అనంతపురం జిల్లాలో పాఠశాలలు రిజిస్టర్ అయ్యాయని, ఇప్పుడు టీమ్స్ రిజిస్టర్ చేయటం, ఆ టీమ్స్ ఐడియా సబ్మిషన్ లేదా ప్రోటోటెక్ సబ్మిషన్ జరగవలసి ఉన్నదన్నారు.
ఇందులో భాగస్వామ్యులు అవ్వాలని విద్యార్థులకు ఒక మెంటార్ గా వ్యవహరించాలన్నారు. జిల్లా విద్యాశాఖ కోరిక మేరకు మిమ్మల్ని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు చేశామన్నారు. ఈ బిల్డ్ దాన్ 2025 కు ప్రత్యేకించి ఈనెల 24, 25 తేదీలలో జిల్లా సైన్స్ సెంటర్ నందు జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహింపబడుతుందని తెలియజేశారు.

***మెడి బెడ్ ట్రాకర్ వెబ్ అప్లికేషన్‌తో ఆకట్టుకున్న తాడిపత్రి విద్యార్థి చాంద్ హఫీజ్ నవాజ్.***

తాడిపత్రి సర్ సీ.వీ. రామన్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న చాంద్‌హఫీజ్ నవాజ్ మెడి బెడ్ ట్రాకర్ ప్రాజెక్ట్ గురించి అద్భుతంగా ప్రెజెంటేషన్ ఇచ్చాడు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో బెడ్ లు ఉన్నాయో, లేదో తన వెబ్ అప్లికేషన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందని తెలిపాడు. ఎక్కడైనా భారీ ప్రమాదం సంభవించినప్పుడు అంబులెన్స్ వారు తన వెబ్ అప్లికేషన్ ద్వారా ఏ ఆసుపత్రిలో బెడ్ లు ఖాళీగా ఉన్నాయని తెలుసుకునే అవకాశం ఉందని, తద్వారా క్షతగాత్రులకు తక్షణమే అక్కడికి తరలించి వైద్య సేవలు అందించ వచ్చునని తెలిపాడు. సామాన్య ప్రజలు కూడా అత్యవసర పరిస్థితులలో ఈ వెబ్ అప్లికేషన్ ద్వారా తమకు దగ్గరలోని ఆసుపత్రులలో వైద్య సేవలు పొందవచ్చునని తెలిపాడు. చాంద్ హఫీజ్ నవాజ్ ఆలోచన విధానం బాగుందని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో సీ.వీ.ఆర్.టీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆదిత్య, కిషోర్, రఫీ పాల్గొన్నారు.



చాంద్ హఫీజ్ నవాజ్‌ను అభినందిస్తున్న జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ



తాడిపత్రి సి.వీ.ఆర్.టి ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులతో జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ



ఆగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## అగాపే ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం

**యాడికి, అక్టోబర్ 24 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో శుక్రవారం రాజమండ్రి కాకర్ల కృష్ణవేణి 3వ వర్ధంతి సందర్భంగా ఆమె కొడుకు కాకర్ల శేషగిరిరావు, కోడలు, మనవడు, మనవరాలు , కూతురు వనుము పద్మ, అల్లుడు సత్యనారాయణ, మనవరాలు లిఖిత వీరి కుటుంబం వారి తల్లి గారి జ్ఞాపకార్థమై అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమము ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏ.ఎస్.పి రోహిత్ కుమార్ చౌదరి

## అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తి

**ఏ.ఎస్.పి రోహిత్ కుమార్ చౌదరి..**

**పెద్దపప్పూరు, అక్టోబర్ 24 :**
పెద్దపప్పూరు మండలం, జూటూరు గ్రామంలోని జె.సి. దివాకర్ రెడ్డి అగ్రికల్చర్ కాలేజీలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తాడిపత్రి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ కుమార్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ జానకినాథ రెడ్డి, అధ్యాపకులు, ఇన్‌స్పెక్టర్ రామసుబ్బయ్య, ఎస్.ఐ. నాగేంద్ర ప్రసాద్, పోలీసు సిబ్బంది జయన్న, నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వివాహానికి హాజరైన వైసిపి మండల కార్యదర్శి. తూట్రాలపల్లి సర్పంచ్ సంజీవరాయుడు

## శుభకార్యంలో పాల్గొన్న వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు

**యాడికి, అక్టోబర్ 24 :**
యాడికి మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో గువ్వల నాగేష్, లక్ష్మి దంపతుల వివాహం యాడికి చౌడేశ్వరి కల్యాణ మంటపంలో శుక్రవారం జరిగింది. తుట్రాళ్లపల్లి సర్పంచ్. యాడికి మండల వైస్సార్సీపీ కన్వీనర్. ఎం. సంజీవరాయుడు, గుజ్జల నాగేశ్వరరెడ్డి, చిన్నరంగస్వామి , నారాయణరెడ్డి ,సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## నేడు బెళుగుప్ప హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

***అండర్ 14,17 బాలబాలికలకు
యోగ, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, పోటీలు..***

**బెళుగుప్ప, అక్టోబర్ 24:**
బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, 17 బాల బాలికలకు మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్,పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బెళుగుప్ప మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూల్స్ సంబంధించిన విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొన వచ్చునన్నారు. మండల స్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు యోగ, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, పోటీలు నిర్వహిస్తారని అండర్ 14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2012, అండర్ 17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01-10-2009 జన్మించినవారై ఉండాలని, మండల స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మండల్ లెవెల్ ఎంట్రీ ఫామ్, మిడ్ డే మీల్స్ ఫామ్, తమ వెంట తీసుకుని రావాలని వారు పేర్కొన్నారు.

# వైవిఆర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

### ముందస్తు చర్యలతో అప్రమత్తమైన ఇరిగేషన్ శాఖ అధికారులు.. రైతులకు సూచనలు..

**ముదిగుబ్బ, అక్టోబర్ 24**
ముదిగుబ్బ మండలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో అడవిబ్రాహ్మణపల్లి సమీపంలో నిర్మించబడిన వైవిఆర్ ప్రాజెక్టు (యోగివేమన రిజర్వాయర్) గేట్లను శుక్రవారం అధికారులు ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రస్తుత వర్షాల ప్రభావంతో పైతట్టు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడంతో ఇరిగేషన్ శాఖ డీఈ రాజన్న, జేఈ కృష్ణకుమార్ పర్యవేక్షణలో రెండు గేట్లను పైకి ఎత్తారు. ప్రాజెక్టు మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 0.85 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.81 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పైప్రవాహ ప్రాంతాల నుంచి ప్రతీ సెకనుకు 1685 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండటంతో, అదే స్థాయిలో రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు జేఈ కృష్ణకుమార్ తెలిపారు.

ముందస్తు చర్యల్లో భాగంగా తహశీల్దార్ నారాయణస్వామి, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, గ్రామ సిబ్బందితో కలిసి దొరిగల్లు, నక్కలపల్లి, నాగలగుబ్బల, అడవిబ్రాహ్మణపల్లి, ఏబీపల్లి తండా, ఇందుకూరు, మర్తాడు గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు, రైతులకు అప్రమత్తత సూచనలు జారీ చేశారు. "ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగవచ్చు. కాబట్టి నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతులు, పశువులు, గొర్రెల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలి. బోర్లు, స్టార్టర్లు, వ్యవసాయ పరికరాలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలి" అని అధికారులు సూచించారు. విడుదల చేసిన నీరు నక్కలపల్లి, దొరిగల్లు, ఇందుకూరు, మర్తాడు గ్రామాల మీదుగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కి చేరనుంది. అలాగే ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల గుండా మండలంలోని పలు చెరువులలోకి నీరు చేరుతుంది. ఇరిగేషన్ శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ, శనివారం ఉదయం వరకు గేట్లు ఎత్తి ఉంచుతామని తెలిపారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు సైతం గస్తీ తిరుగుతున్నారు.


వైవిఆర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్న దృశ్యం


పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**తనకల్లు, అక్టోబర్ 24:**
తనకల్లు మండల పరిధిలోని కోటూరు గ్రామ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరాలపై ఎస్సై గోపి సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.2,450 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసామని ఆయన తెలిపారు.


బసవేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహిస్తున్న మహిళలు

## శ్రీ బసవేశ్వర స్వామికి విశేష పూజలు

**అమరాపురం, అక్టోబర్ 24:**
అమరాపురంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ బసవేశ్వర స్వామికి కార్తీక మాసం శుక్రవారం వైభవంగా పూజా కార్యక్రమాలు వీర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.... భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బసవేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తాదులకు అర్చకులు విరుపయ్య స్వామిమహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

### విద్యుత్ శాఖ అధికారులు, మండల నాయకులు..

**అగళి, అక్టోబర్ 24 :**
మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ సమీపంలో 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శుక్రవారం జడ్పిటిసి ఉమేష్, మండల్ పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి లతో కలిసి ట్రాన్స్కో అడిషనల్ ఈఈ బాలకృష్ణ, ఏడి రఘు, ఏ ఈ బాలాజీ,తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర శాసన సభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం ఎస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చొరవతో అగళి మండలానికి కొత్తగా 132/33 కేవీ సబ్ స్టేషన్ మంజూరు అయిందని జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు. వారి ఆదేశాలతోనే సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రాజన్న,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, నాయకులు

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ స్థలం పరిశీలన

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**రోళ్ల, అక్టోబర్ 24 :**
మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో ఈనెల 27న చేపట్టబోయే అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన, బస్ స్టాప్ నిర్మాణానికి సంబంధించిన స్థలాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. ఈనెల 27న మడసర మండలం బెగార్లపల్లి దగ్గర, రోళ్ల మండలం రత్నగిరి గ్రామం లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది, ఎమ్మెల్యేలు పార్లమెంట్ సభ్యులు హాజరవుతున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ బండి అధ్యక్షులు దాసిరెడ్డి మండల పార్టీ కన్వీనర్ ఈరన్న, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మాజీ ఎంపీపీ కృష్ణప్ప, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, వైస్సర్పంచ్ రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, యువ నాయకులు ఆనంద్, బాలకృష్ణ, నాయకులు టోల్ నాగరాజు, కుమారప్ప, హనుమంతరాయప్ప, ఈశ్వరప్ప,రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంజారప్ప, మూర్తి, చంద్ర,తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## 27న అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ప్రతిష్ఠ

### జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి..

**అగళి, అక్టోబర్ 24 :**
నియోజకవర్గంలోని బేగార్లపల్లి గ్రామంలో ఈనెల 27న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అలాగే ఇదే రోజు రొళ్ళ మండలం రత్నగిరి గ్రామంలో నిర్వహించే అంబేద్కర్ విగ్రహ ప్రతిస్టాపన కార్యక్రమంతో పాటు బస్ స్టాండ్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి తెలిపారు. అగళి జాతీయ రహదారి పక్కనున్న కమ్మరి శివన్న భవనంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మడకశిర శాసన సభ్యులు ఎం ఎస్ రాజు,ఎంపి పార్థసారథి, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, తోపాటు రాష్ట్రంలోని17 మంది శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు మంత్రులు హాజరవుతున్న సందర్భంగా భారీ సంఖ్యలో నాయకులు హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## విస్తృతంగా వాహనాల తనిఖీ

### వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి.. అగళి ఎస్సై వీరేష్.. ట్రైనీ ఎస్సై ప్రదీప్ రాజు.

**అగళి, అక్టోబర్ 24:**
వాహనదారుల భద్రతను, రోడ్డు భద్రత నియమాలను పెంపొందించే లక్ష్యంతో మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై వీరేష్ ఆధ్వర్యంలో ట్రైనీ ఎస్సై ప్రదీప్ రాజు సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేశారు. బస్టాండ్ కూడలి, వాహనాలు రద్దీ ఉన్న వాల్మీకి సర్కిల్, జాతీయ రహదారి సర్కిల్ వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు తనిఖీల్లో భాగంగా, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఎస్సై వీరేష్ వివరించారు. అంతేకాకుండా, వాహనాల రికార్డులు సరిగా లేని పలువురు వాహనదారులపై నిబంధనల ప్రకారం జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ, ప్రతి ఒక్క వాహనదారుడు తమ క్షేమం,ఇతరుల భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని స్పష్టం చేశారు. లైసెన్స్, వాహన పత్రాలు , ఇన్సూరెన్స్ వంటి రికార్డులను ఎల్లప్పుడూ తమ వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.


వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్సైలు వీరేష్, ప్రదీప్ రాజు


ప్రమాద హెచ్చరికల గురించి అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

## అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడి ఆత్మహత్య

**బత్తలపల్లి, అక్టోబర్ 24:**
అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన బత్తలపల్లి మండలంలోని పోట్లమరి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పొట్లమర్రి గ్రామానికి చెందిన శ్రీశైలం నాగరాజుగౌడ్ (38) మగ్గం దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజు తన స్వగ్రామంలో మగ్గం నేస్తూ జీవనం సాగించేవాడు. పెరిగిన ధరలు, తగ్గిన గిరాకీ కారణంగా నేత పని ద్వారా వచ్చే ఆదాయం జీవన వ్యయానికి సరిపోక, తన అవసరాల నిమిత్తం తెలిసిన వారి వద్ద అప్పు చేశాడు. మగ్గం పని ద్వారా వచ్చే డబ్బుతో ఆ అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. తరచూ మద్యం తాగి ఇంటికి వచ్చి, తన భార్యతో అప్పులు ఎలా తీర్చాలని బాధపడుతూ ఉండేవాడు. గురువారం రాత్రి వర్షం ఎక్కువగా పడటంతో నాగరాజు తన భార్య, పిల్లలను వాళ్ల అత్తగారి ఇంటి దగ్గరికి వెళ్లి పడుకోవాలని చెప్పి, ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో కుమారులు ఇంటికి వచ్చి తలుపులు తీయడానికి ప్రయత్నించగా తెరచుకోలేదు. దీంతో వారు విషయాన్ని తల్లి, పెదనాన్నకు చెప్పగా, వారందరూ కలిసి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా నాగరాజు మగ్గం దూలానికి చీరతో ఉరివేసుకుని విగతజీవిగా కనిపించాడు. తన భర్త అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని భార్య శ్రీశైలం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పీఎస్ఐ ప్రసన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


శ్రీశైలం నాగరాజుగౌడ్ (ఫైల్ ఫోటో)

## మెమో 57 అమలు కోసం తప్పని ఎదురుచూపులు

### ఎస్‌టియు నాయకులు..

**నంబులపూలకుంట, అక్టోబర్ 24:**
కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు మెమో 57 మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు జవహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కదిరి మండల పరిధిలోని పలు పాఠశాలలలో ఎస్ టి యు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 2004నకు ముందు నియామక ప్రక్రియ ప్రారంభించి సెప్టెంబర్ 2004 తర్వాత నియమింపబడిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు పాత పెన్షన్ అమలు చేయాలని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇదివరకే అనేక రాష్ట్రాలు సెప్టెంబర్ 2004 ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులని పాత పెన్షన్ విధానం వర్తింప జేశారని మన రాష్ట్రంలో మాత్రం కాలయాపనచేస్తున్నారని తెలిపారు. తమను న్యాయబద్ధంగా పాత పెన్షన్ విధానం కిందికి తీసుకురావాల్సి ఉన్నా మీనా మీసాలు లెక్కించడం ఏమిటని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పదివేల మందికి పైనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం అమలు కోసం ఎదురు చూస్తున్నారని తక్షణం ప్రభుత్వం స్పందించి 57 మెమోను అమలు చేసి వారిని పాత పెన్షన్ విధానం క్రిందికి తీసుకురావాలని తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని, పిఆర్ సి కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతి ని ప్రకటించాలని, దీర్ఘకాలిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు రామాంజనేయులు, ఫయాజ్, కరుణాకర్ రెడ్డి, రత్నం పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎస్‌టియు నాయకులు


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్‌టియు అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి

## మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలకు 24 మంది విద్యార్థులు ఎంపిక

### ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు..

**అగళి, అక్టోబర్ 24 :**
మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలో అగళి మండలం నుంచి మొత్తం 24 మంది పాల్గొనగా నియోజకవర్గంలో నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ పోటీలకు ముగ్గురు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు తెలిపారు, ఎనిమిది పాఠశాలలలో ఒక్కొక్క పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు చొప్పున మొత్తం 24 మంది ఎస్ ఎ రైటింగ్,ఎలక్షన్, క్విజ్ పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదివిన ప్రవల్లిక మొదటి స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ ఇరిగేపల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నవ్య రెండవ స్థానం, జడ్పీహెచ్ఎస్ ఇనగలూరు పదవ తరగతి చదువుతున్న భువన మూడవ స్థానంలో నిలువగా అగళి మండలం నుంచి ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గస్థాయి పోటీలకు (మడకశిరకు) ఎంపికయ్యారని ఎంఈఓ లు తెలిపారు,ఈ విధంగా మండలానికి ముగ్గురు చొప్పున ఐదు మండలాల నుంచి 15 మంది విద్యార్థులు పోటీలో మడకశిర నియోజకవర్గం స్థాయి పోటీ లో పాల్గొంటారని అక్కడ పోటీలో ప్రతిభ కనబరచిన ఒక్కరిని ఎంపిక చేసి అమరావతి అసెంబ్లీకి స్టూడెంట్ ఎమ్మెల్యేగా పంపితే వారు నవంబర్ నెల 26 న వ్యవహరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అదృష్టం ఏ విద్యార్థికి దక్కుతుందో వేచి చూడాలని మండల విద్యాధికారులు కృష్ణమూర్తి రాజు చంద్రశేఖర్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎంఈవోలు శుభాకాంక్షలు తెలిపారు.


నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఎంఈఓలు, ఉపాధ్యాయులు



విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న మండల విద్యాధికారులు

## విలువలతో కూడిన సమాజాన్ని రూపొందించుకోవాలి

### మానవతా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి ..

**నంబులపూలకుంట, అక్టోబర్ 24 :**
మానవతా విలువలతో కూడిన సమాజాన్ని రూపొందించుకోవడంలో ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించాలని మానవతా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి వివరించారు. శుక్రవారం మండల కేంద్రంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా తెలిపారు. మానవతా సంస్థను మొట్టమొదటగా 2004లో జంగారెడ్డిగూడెంలో 88 మందితో సంస్థ ఏర్పాటు చేశామని, ఈరోజు మానవత సంస్థ 80 వేల మందికి చేరుకుని ఎంతోమంది పేదలకు, కష్టాలు కూడలిలో ఉన్న ప్రతి ఒక్కరికి చేయూతనిస్తూ సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మానవతా సంస్థ సొంత భవనాన్ని చాలా విశాలంగా నిర్మించారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మానవతా కేంద్ర కమిటీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే మూడు ఫ్రీజర్లు అందుబాటులో ఉన్నాయని, రానున్న రోజుల్లో శాంతిరథమును ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేస్తామని మండల కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎస్సై వలి బాష, విద్యాధికారి సుబ్బిరెడ్డిలు హాజరయ్యారు. ఈ


ఫ్రీజర్ గదిని ప్రారంభిస్తున్న ఎస్సై వలిబాష



మాట్లాడుతున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, తహసిల్దార్ దేవేందర్ నాయక్

## హంద్రీనీవా కాలువ పనుల పరిశీలన

### మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి..

**అమరాపురం, అక్టోబర్ 24:**
మండల పరిధిలోని అలదపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న హంద్ర నీవా కాలువ పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి డిసెంబర్ నెలలోగా అమరావరం చెరువుకు హంద్రీనీవా జలాలు అందించి శాశ్వత కరువు నివారణ చేయాలని సదుద్దేశంతో తాగునీరు, సాగునీరు ప్రజలకు అందించాలని ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జలహారతి కి వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు స్వారక్క నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పాండు, చంద్రప్ప, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


లదపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ పనులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల


హంద్రీనీవా కాలువ పనులను పరిశీలిస్తున్న దేశం నాయకులు, కార్యకర్తలు

## కోసిగి మండల బిజెపి అధ్యక్షుడుగా జడ్లయ్యగారి ఈరన్న

**కోసిగి, అక్టోబర్ 24 :**
కోసిగి బిజెపి మండల అధ్యక్షుడుగా జడ్లయ్య గారి ఈరన్నను శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హైకోర్టు అడ్వాకేట్ పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కోసిగి మండలం నూతన అధ్యక్షుడు ఈరన్న మాట్లాడుతూ తనకు బిజెపి అధ్యక్షుడు గా అవకాశం ఇచ్చిన పురుషోత్తమ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పార్టీ అయిన బిజెపి లో ఈ లాంటి అవకాశం రావడం అదృష్టంగా బావిస్తున్నని తెలిపారు. కోసిగి మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇందులో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకులు మూగలదొడ్డి నారాయణ మృతి

**పెద్దకడబూరు, అక్టోబర్ 24 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ నాయకులు మూగలదొడ్డి నారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ, డీలర్ తిమ్మప్ప, ఉప సర్పంచ్ తిమ్మప్ప, నాయకులు నాగప్ప, ఈరన్న, నల్లారెడ్డి, శీను, మాజీ ఎంపీటీసీ యల్లప్ప, మాజీ జెడ్పిటిసి మంగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.


మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసీపీ నాయకులు


శ్రీ కందనాతి మారెమ్మ శిలా విగ్రహాన్ని ప్రతిష్టించిన దృశ్యం . శ్రీ కందనాతి మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు చేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి.

# వైభవంగా శ్రీ కందనాతి మారెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ఠ

### ప్రత్యేక పూజలు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 24 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కందనాతి మారెమ్మ అవ్వ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి సుప్రభాతం, గణపతి పూజ, చతుస్థానార్చన, అగ్ని ఆరాధన నిర్వహించారు. మధ్యాహ్నం 12. 30 గంటలకు యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, హోమ శాంతి, గోపూజ, శాఖబలి, మహా పూర్ణాహుతి, నిత్య పూజ దుర్గా అస్టోత్తర, పుష్పార్చన, కుంభ సంప్రోక్షణ, మంగళ నీరాజనం, తీర్థ ప్రసాద గోష్ట తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ మారెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. అనంతరం మహోత్సవానికి వచ్చిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### శ్రీ మారెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

కంబదహాల్ గ్రామంలో జరిగిన శ్రీ కందనాతి మారెమ్మ అవ్వ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ దస్తగిరి హాజరై శ్రీ మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే టీడీపీ యువనేత, మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ నాయకులు మల్లకల్, మురళీ, హనుమన్న, సంటెన్న శ్రీ కందనాతి మారెమ్మ అవ్వ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి సన్మానించిన దృశ్యం.
శ్రీ మారెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టకు హాజరైన టీడీపీ నాయకులు

## గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### సీపీఐ నాయకులు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 24 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పారిశుధ్యం లోపించి దుర్వాసన వెదజల్లుతున్నా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ ఆరోపించారు. శుక్రవారం పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం వల్ల పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయని ఆరోపించారు. అధిక వర్షాల వల్ల డ్రైనేజీలలో పూడికతో నిండిపోయాయన్నారు. ఒక్క పంచాయతీ కార్యదర్శి గానీ డ్రైనేజీలను పూడిక తీయించలేదన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ పెట్టాల్సి ఉండగా ఇంతవరకూ పెట్టింది లేదని, రావడం కూర్చిలో కూర్చోవడం పోవడం తప్ప పనిచేసింది శూన్యమన్నారు. వీటన్నిటికి మండలంలో ఉన్న ఎంపీడీఓ, ఈఓఆర్డీ నిర్లక్ష్యమే కారణమన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య, వీధి దీపాల సమస్యలు ఉన్నా పరిష్కరించే నాథుడే కరువయ్యారన్నారు. ఇప్పటికైనా ఎంపీడీఓ నిర్లక్ష్యం వీడి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాయకులు నాగరాజు, వీరేష్, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్

## తాగు, సాగునీరు సాధన కోసం రైతు సదస్సు

### సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న

**పెద్దకడబూరు, అక్టోబర్ 24 :**
రైతు, సాగునీరు సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 27న పెద్దకడబూరు గ్రామంలో సహకార పరపతి సంఘం ఆవరణలో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలో ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ సభ్యురాలు నరవ శశిరేఖలను కలిసి రైతు సదస్సుకు హాజరు కావాలని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెద్దకడబూరులో అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు శాశ్వత డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, అంబేద్కర్ విగ్రహం ముందు సీసీ రోడ్డు వేయాలన్నారు. పెద్దకడబూరులోని కల్లుకుంట ముఖద్వారం నుండి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు వేయాలని, కల్లుకుంట గ్రామం నుంచి పెద్దకడుబూరు వరకు తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కల్లుకుంట నుండి ముచ్చిగిరి వరకు తారు రోడ్డు వేయాలని, నౌలేకల్, పెద్దకడబూరులలో ఉన్న ఎస్ఎస్ ట్యాంక్ ల వద్ద ఫిల్టర్ బెడ్ లను మార్చాలని, అలాగే నీటిని శుభ్రపరచి విడుదల చేయాలన్నారు. బసలదొడ్డి గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి బసలదొడ్డి, నాగాలపురం, తాండా, ఓం నగర్, హులికన్వి, చిన్నతుంబలం గ్రామాలకు తాగునీరు అందించాలని కోరారు. కంబళదిన్నె గ్రామంలో ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి కంబళదిన్నె, జాలవాడి, దొడ్డిమేకల, కొత్త గొల్లలదొడ్డి, హెచ్ మురవణి, కంబదహాల్ , రాగిమాన్ దొడ్డి, హనుమాపురం గ్రామాలకు తాగునీరు అందించాలన్నారు. కంబళదిన్నె గ్రామం నుండి ఎమ్మిగనూరు వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని, చిన్నతుంబలం గ్రామంలో సీపీఎం ఆఫీస్ నుండి అరవెంటీ బసప్ప దేవాలయం వరకు రోడ్డు వేయాలని తెలిపారు. బాపురం ఎర్రగుంట నుండి ఉప్పువాగు వరకు రోడ్డు వేయాలన్నారు. మండలంలో 26 గ్రామాలలో అర్హులైన పేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని, అలాగే మండలంలో 26 గ్రామాలలో గత ప్రభుత్వంలో కట్టించిన ఇండ్లకు వెంటనే పెండింగ్ బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వలసలు ఆపాలని, 200 రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవదాసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న


రైతు సదస్సుకు హాజరు కావాలని ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ సభ్యురాలు నరవ శశిరేఖకు కరపత్రం అందజేస్తున్న దృశ్యం

## భాష్యం స్కూల్ విద్యార్థుల విద్యాయాత్ర

**ఎమ్మిగనూరు , అక్టోబర్ 24:**
ఎమ్మిగనూరు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, జెడ్. ఈ .ఓ శ్రీమతి కవిత ఆదేశాల మేరకు భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు ఆధ్వర్యంలో భాష్యం హెచ్ ఎం శ్రీమతి అనురాధ పాఠశాలలోని విద్యార్థుల యొక్క విజ్ఞానాన్ని పెంచడానికి విద్యార్థులను పట్టణంలోని వివిధ కర్మాగారాలకు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా పేపర్ ప్లేట్స్ మిల్లు, పత్తి మిల్లుకు పిల్లలను తీసుకెళ్లారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులను యంత్రాల దగ్గరకు తీసుకెళ్లి వాటి పనితీరును వివరించారు. ప్రత్యక్షంగా పత్తి నుండి విత్తనాలు, దూది ఎలా వేరు చేస్తుందో ప్రత్యక్షంగా


విద్యాయాత్రలో భాగంగా పత్తిమిల్లును సందర్శించిన భాష్యం స్కూల్ విద్యార్థులు

# డ్రైనేజ్ , రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### గౌడ సముద్ర మారెమ్మ అవ్వ గుడి ప్రారంభం..
### ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి..

**కౌతాళం, అక్టోబర్ 24:**
కౌతాళం మండల కేంద్రంలోని జంగల్ కాలనీలో నూతనంగా నిర్మించబోతున్న రోడ్డు , డ్రైనేజ్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భూమి పూజ చేశారు. అలాగే జంగల్ కాలనీ వాసులు గతంలో కాలనీలో గౌడ సముద్ర మారెమ్మ అవ్వ గుడి నిర్మాణానికి సహాయం చేయాలని కోరగా పూర్తి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ఎమ్మెల్యే వై .బాలనాగిరెడ్డి అందించారు. అందులో భాగంగా గుడి ప్రారంభోత్సవాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో ఎమ్మెల్యేకి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌతాళం మండల కన్వీనర్ ప్రహ్లాద్ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి, దాట్ల క్రిష్ణారాజు, ఎంపిపి అమరేశ వైస్, ఎంపిపి బుజ్జి స్వామి, బదిన హల్ మాబు సాబ్, కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ , మాజీ సర్పంచ్ అవతారం , వైస్ సర్పంచ్ సక్రీ సమద్ తిక్కయ్య, వడ్డే రామ్ గురురాజు రెడ్డి, నర్సిరెడ్డి నందీశ్ రెడ్డి, అశోక్ వాలంటీర్ రాము ఉపేంద్ర, మరో స్వామి, సోషల్ మీడియా లింగన్న ఎన్టీఆర్ నగర్ బాష నెంబర్ వార్డ్ రామ్ లింగ సి సుధాకర్ డమ్మలదిన్నె శ్రీ కాంత్ గౌడ్, ఆదిగౌడ, బాపురం గురునాథ్ రెడ్డి ఎకరమ రెడ్డి, నది చాగి రామ గౌడ్, నది చాగి లింగన్న గౌడ కురవ శివశంకర్, ఎరిగేరి. సర్పంచ్ గోవిందు, ఎంపీపీ, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


జంగల్ కాలనీలోడ్రైనేజీ, సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి.
ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికి సన్మానం చేస్తున్న జంగల్ కాలనీ వాసులు


గౌడ సముద్ర మారెమ్మ అవ్వ గుడిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### ఎమ్మెల్యే వై. బాల నాగిరెడ్డి ..

**కౌతాళం, అక్టోబర్ 24:**
కౌతాళం మండలం కేంద్రంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అధ్యక్షతన లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై .బాలనాగిరెడ్డి మాట్లాడుతూ అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేదలందరికీ అన్ని విధాల వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించడం మంచి పద్ధతి కాదని ఆ నిర్ణయాన్ని వెంటనే రద్దుచేసి ప్రభుత్వ పరంగా మెడికల్ కాలేజీలను నడపాలని కోరారు. అలాగే ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలు,యువకులు,విద్యావంతులు, విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు, కాబట్టి అందరి సహకారంతో మెడికల్ కాలేజీ ప్రవేటికరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంత్రాలయం నియోజకవర్గం లో 60వేల సంతకాలను సేకరించి రాష్ట్ర అంతటా కోటి సంతకాల సేకరణ చేసి రాష్ట్ర గౌరవ గవర్నర్ కి పంపించే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈనెల 28న నియోజకవర్గం స్థాయి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి , కౌతాళం మండలం. అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి సర్పంచ్ పాల్ దినకర్, ఎంపీపీ బుజ్జి స్వామి, చక్కెర తిక్కయ్య, మాజీ సర్పంచ్ అవతారం , వడ్డే రామ్, సమద్ , వడ్డే హుస్సేని, ఉపేంద్ర, వాలంటరీ రాము, సోషల్ మీడియా లింగన్న , ఎన్టీఆర్ నగర్ బాద్షా ,లింగన్న నాగరాజ్ , మురుస్వామి, నర్సిరెడ్డి, నందీశ్ రెడ్డి , మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం
పాల్గొన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , దేశాయ్ ప్రహ్లాద ఆచారి దాట్ల కృష్ణంరాజు


బస్సు ప్రమాదంలో మృతులకు సంతాపం తెలుపుతునున ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి


ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డిని సన్మానించిన ఎంపీపీ బుజ్జి స్వామి,
ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి శ్రీ దేశాయ్ ప్రహ్లాద ఆచారిని సన్మానించిన శ్రీకాంత్ గౌడ్

# సప్త శక్తి సంగం ఆధ్వర్యంలో హిందూ ధర్మంపై అవగాహన

**దువ్వూరు, అక్టోబర్ 23:**
మండల పరిధిలోని గుడిపాడు కొత్త రామాలయం గుడిలో సప్తశక్తి సంగం ఆధ్వర్యంలో మహిళా మణులకు కుటుంబ సాంప్రదాయాలు భారతీయ సాంప్రదాయాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రబ్బాందాకారిణి మరియు ఆచార బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చలర్ ఇండ్ల భాగ్యలక్ష్మి, వక్త విజయభారతి, వారు మహిళలకు భారతీయ సాంప్రదాయ పద్ధతులపై సాంస్కృతిక కార్యక్రమాలు, స్వదేశీయ సాంప్రదాయము, దేశంలో ప్రపంచంలో జరుగు పరిస్థితులపై అవగాహన కోసం, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. కావున మండలంలోని మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని సన్మానించిన నాగలింగాచారి తనయుడు సతీష్

# వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**రోళ్ల, అక్టోబర్ 24 :**
రోళ్ళ మండలం రత్నగిరి గ్రామంలో మాజీ ఎంపీపీ నాగలింగచారి నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా సత్యనారాయణ స్వామి, కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తోపాటు మండల నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి మండల పార్టీ కన్వీనర్ ఈరన్న, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మాజీ ఎంపీపీ కృష్ణప్ప, ప్రకాశచారి మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, వైస్సర్పంచ్ రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, టి ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, యువ నాయకులు ఆనంద్, బాలకృష్ణ, నాయకులు టోల్ నాగరాజు, కుమారప్ప, హనుమంత రాయప్ప, ఈశ్వరప్ప,రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంజారప్ప, మూర్తి, చంద్ర,తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూరి మహాలక్ష్మికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

# భారత రాజ్యాంగ దినోత్సవ క్రీడాపోటీలు

*నియోజకవర్గ స్థాయికి ముగ్గురు విద్యార్థుల ఎంపిక..*

**రోళ్ల, అక్టోబర్ 24 :**
మండలం లోని అన్నిఉన్నత పాఠశాలలో వ్యాసరచన వక్తృత్వ, క్విజ్ పోటీలు పాఠశాల స్థాయిలో 21,22వ తేదీలలో గెలుపు పొందిన విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయిలో పోటీలను నిర్వహించి వారి నుండి నియోజకవర్గ స్థాయికి ముగ్గురిని ఎంపిక చేసినట్లు ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు. కేజీబీవీ పాఠశాల నుంచి ఎం.వీణ, రత్నగిరి ఉన్నత పాఠశాల నుంచి ఎస్.సౌమ్య రోళ్ల ఉన్నత పాఠశాల నుంచి కె సురేఖ వాణి పై ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పోటీ ఈనెల 29 ,30 తేదీలలో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయికి ఒకరిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో నవంబర్ 24,26 వ తేదీలలో నమూనా అసెంబ్లీ సమావేశంలో పాల్గొనటానికి సదుపాయం కల్పిస్తారన్నారు. మండల స్థాయి కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. ఎన్. శ్రీధర్, క్విజ్ పోటీలకు జడ్జ్ గా వేణు గౌడ్ వ్యవహరించారు. మండల స్థాయి ఎస్ జీఫ్ క్రీడలు గురుకుల పాఠశాలలో మండల విద్యాశాకాధికారి శ్రీ శ్రీధర్ పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప మండల వ్యాయమ ఉపాధ్యాలు పాల్గొన్నారు. ఇందులో అండర్ 14/17 బాయ్స్ 7 ఈవెంట్స్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, బాడ్మింటన్, యోగసనాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ గ్రౌండ్ జలమయం

## నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు .. చెరువును తలపిస్తున్న ఎగ్జిబిషన్ గ్రౌండ్.. రూ లక్షల్లో ఆదాయానికి గండి ..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 :**
:ప్రొద్దుటూరులో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. స్థానిక మున్సిపల్ అనిబిసెంట్ స్కూల్ ఆవరణలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ మొత్తం జలమయమయింది. దసరా సందర్భంగా ప్రతి ఏడాది మున్సిపల్ అనిబిసెంట్ స్కూల్ గ్రౌండ్ నందు ఎగ్జిబిషన్ ఏర్పాటుకు మున్సిపాలిటీ టెండర్లు పిలుస్తారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 12 న మున్సిపల్ అధికారులు ఎగ్జిబిషన్ కోసం టెండర్లు పిలిచారు. అందులో నక్క వెంకట శివ కుమార్
ఆ వేలంపాటలో సుమారు 1.90 కోట్ల రూపాయలకు ఎగ్జిబిషన్ టెండర్ ని కైవసం చేసుకున్నారు. సుమారు 30కి పైగా ఎగ్జిబిషన్ గ్రౌండ్లో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జిల్లా నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి తమ కష్టాన్ని నమ్ముకుని ఇక్కడికి వచ్చి వ్యాపారం చేస్తున్నారు. కొందరు చిన్న



జలమయమైన ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ గ్రౌండ్

వస్తువులు , బొమ్మలు, చిన్నపిల్లలు ఆడుకునే వస్తువులు అమ్ముకొని కడుపు నింపుకుంటున్నారు. వీరిలో చాలామంది ఎగ్జిబిషన్ లో ఉన్న ఉయ్యాలలో మెకానిక్ ,ఎలక్ట్రిషన్ ,ఇతర మేనేజ్మెంట్ పనులు చేసుకుంటున్నారు. కానీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల దెబ్బకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ చెరువుల దర్శనమిస్తోంది. గ్రౌండ్ లో దాదాపు మోకాలి లోతు వరకు నీరు నిలిచింది. ఈ గ్రౌండ్లో కనీసం నడిచే పరిస్థితి కూడా లేదు. అటు ప్రజలు లేక ఇటు వర్షపు నీరు పోవడానికి దారి లేక ఎగ్జిబిషన్ పై ఆధారపడిన పేద కుటుంబాలు , స్టాల్స్ , టెండర్ తీసుకున్న కాంట్రాక్టర్ మదన పడుతున్నారు. గత నాలుగు రోజులుగా నిలిచిపోయిన నీరు వల్ల లక్షల రూపాయలు తమకు నష్టం వచ్చిందని నిర్వాహకులు వాపోతున్నారు. జలమయమైన ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు కాంట్రాక్టర్ మోటర్ పంప్ ఏర్పాటు చేసి ఆ వర్షపు నీరుని బయటికి పంపుతున్నారు. ఎగ్జిబిషన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు పది రోజులు వివిధ కారణాల వల్ల ఎగ్జిబిషన్ బంద్ చేశారని కాంట్రాక్టర్ నక్క వెంకట శివ కుమార్ చెప్పారు. ఎగ్జిబిషన్ జరగక లక్షల రూపాయలు నష్టం వచ్చిందని అలాగే దీనిపై ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. మున్సిపల్ అధికారులు తమ పరిస్థితి పరిశీలించి తగు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.



మోటార్ ద్వారా నీటిని బయట పంపిస్తున్న కాంట్రాక్టర్





జలమయమైన ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ గ్రౌండ్

# రాయదుర్గం అభివృద్ధికి అందరి సహకారం

## ఆర్యవైశ్య సంఘం నూతన కళ్యాణమండపం ప్రారంభం.. శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు..

**డి హిరేహాల్/రాయదుర్గం అక్టోబర్ 24:**
చారిత్రకంగా పేరుపొందిన రాయదుర్గం ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా పర్యాటక సుందరీకరణ అభివృద్ధి దిశగా పరుగులు పట్టించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నిర్మించిన నూతన కళ్యాణమంటప ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులను ఆర్యవైశ్య సంఘం నాయకులు కుల పెద్దలు ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపానికి ర్యాలీగా తీసుకొచ్చారు. అనంతరం కాలువ శ్రీనివాసులు నూతన కళ్యాణమండపం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే నూతన కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కళ్యాణమంటపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించడానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం ప్రాంతం అతిపురాతన చారిత్రక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి ఉందని ఎమ్మెల్యే కాలువ అన్నారు. ఈ ప్రాంతంలో సుందరమైన కోట కట్టడ ప్రాంతాలు పురాతన ఆలయాలు సహజ సౌందర్యం పర్యాటక అభివృద్ధికి ఈ ప్రాంతం ప్రధాన బలమని ఆయన అన్నారు. ఇలాంటి ప్రాంతానికి మా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటానని ఎమ్మెల్యే కాలువ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని రాష్ట్రస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చడమే నా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ నాకు బలపరుస్తూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో చరిత్రకెక్కిన శిల్ప కళల వైభోగం పురాతన దేవాలయాల కట్టడాలు సుందరంగా ఉన్నాయని ఇందులో ప్రధానమైన దేవాలయాలు దశబుజ గణపతి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, కొండ ప్రాంతంలోని ఉన్న శ్రీరాముని దేవాలయం విప్రకల్లు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, మురడి నేమ కల్లు ఆంజనేయ స్వామి దేవాలయాలు ఉన్నాయి. అలాగే సరిహద్దున మైనింగ్ కొండల మధ్య అటవీ ప్రాంతంలో నిలయమైన నిత్యం పూజలు అందుకుంటున్న గవి సిద్దేశ్వర స్వామి ఆలయం అలాగే భారతదేశంలో ఎక్కడ లేనటువంటి పశుపతినాథ స్వామి దేవాలయం (లింగాల బండ) ఇక్కడ ఉండటం మేము చేసుకున్న పుణ్యమని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. ఈ దేవాలయాలను అభివృద్ధి చేస్తే రాయదుర్గం ప్రాంతం చిరస్థాయిగా చారిత్రక ,ఆధ్యాత్మిక, ఉంటుందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఆయన తెలిపారు. అలాగే రాయదుర్గం పట్టణం సుందరీకరణ ప్రధాన రహదారులు అభివృద్ధి మెరుగైన డ్రైనేజ్ కాలువలు నిర్మాణం దేవాలయాల సంరక్షణ శుభ్రత వంటి చేపట్టనున్న కార్యక్రమాలలో అందరూ చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కోరారు. ఈ రాయదుర్గం ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందేలా అవసరమైన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం త్వరలోనే ఆధ్యాత్మిక పర్యాటక హబ్ గా అవతరిస్తుందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మున్సిపల్ కౌన్సిలర్ టంకశాల హనుమంతు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాయి శేఖర్ కార్యదర్శి బీసాశ్రీనివాసులు మాజీ అధ్యక్షులు జయంతి సురేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య మహిళా సంఘాలు యువజన సంఘాలు తో పాటు ఆర్యవైశ్య కులస్తులు పాల్గొన్నారు.



కళ్యాణమండపంలో జ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆర్యవైశ్య మహిళా సంఘాలు తదితరులు





కళ్యాణమండపం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, సంఘం నాయకులు.
నూతన కళ్యాణమండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

# రైతులకు 50 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయాలి

## అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

**దువ్వూరు, అక్టోబర్ 23:**



రైతులకు 50 శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తన శనగలను అందించాలని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు. శుక్రవారం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు 50% సబ్సిడీతో శనగలను వెంటనే ఇవ్వాలనిఅన్నారు వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాలలో ఈ రబీ సీజన్లో 2 లక్షల ఎకరాలలో శనగ పంట సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని, రైతులకు ఇప్పటివరకు రాయితీతో కూడిన శనగలను ఇవ్వకపోవడం డబుల్ ఇంజన్ సర్కార్గా చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి వ్యవసాయం పైన ఏ విధమైన శ్రద్ధ ఉన్నదో అర్థమవుతా ఉన్నదని, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం రబీ సీజన్లో రైతులకు కావలసిన శనగలు, మినుములు, నువ్వులు , ఇతర అన్ని రకాల విత్తనములను 50 శాతం సబ్సిడీతో అందించాలని, జిల్లాకు కేటాయించిన 37,771 విత్తనపు శనగలు రైతులకు ఏమాత్రం సరిపోవని, రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాసిరకం విత్తనాలను కొని నష్టపోకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, జిల్లా అధికార యంత్రాంగం పైన, వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉందని, జిల్లాకు కేటాయించిన విత్తనపు శనగలు ఏమాత్రం సరిపోవని ప్రస్తుత కేటాయింపుకు సమానంగా అదనపు కేటాయింపు శనగలు జిల్లాకు వస్తే తప్ప రైతులకు సరిపోవని, రైతులకు అవసరమైనంత మేరకు 50 శాతం సబ్సిడీతో శనగలను, ఇతర విత్తనాలను, ఎరువులను అందించాలని తెలిపారు. అలాగే జిల్లాలో మినుము పంటను చాలా మండలంలో రైతులు సాగు చేశారని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు మినుము పంట కూడా పూర్తిగా దెబ్బతిన్నదని, రైతులకు ప్రభుత్వము సబ్సిడీతో మినిమం విత్తనాలు పంపిణీ చేయాలని, అలాగే జిల్లాలోని పెద్ద బళ్ళారి ఉల్లి వేసిన రైతులందరికీ ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించాలని రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ..

**అట్లూరు, అక్టోబర్ 24:**
వలస పాలెం గ్రామానికి చెందిన బుజి వేముల నారాయణరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో తెలుగుదేశం పార్టీనాయకుడి కుటుంబాన్ని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మంచూరుసూర్యనారాయణ



నారాయణరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



నారాయణరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల నాయకులు,అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మణ్యం రామ సుబ్బారెడ్డి, మణ్యం భాస్కర్ రెడ్డి, ఉప్పత్తి రామసుబ్బారెడ్డి, ఉప్పత్తి రామకృష్ణారెడ్డి, బోవిళ్ళ నరసింహారెడ్డి, బోవిళ్ళ నరసారెడ్డి, మల్లిరెడ్డి నవీన్ రెడ్డి,బోవిళ్ళ లక్ష్మీ నరసారెడ్డి, మట్లి.ఈశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బస్సు ప్రమాదం మృతులకు ప్రగాఢ సంతాపం

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ..

**బద్వేల్, అక్టోబర్ 24:**



కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటన బాధాకరం అని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఘోర అగ్నిప్రమాదంలో ఇప్పటికే సుమారు 19 మంది నిరపరాధ ప్రజలు ప్రాణాలు కోల్పోవడం మనసును కలిచివేసిదన్నారు. బస్సులో సర్వసాధారణ కుటుంబాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణిస్తుండగా ఇలా చావు బతుకుల మధ్య కాలిపోయి ప్రాణాలు కోల్పోవడం ఎంతటి విషాదమో వర్ణించలేమన్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరి కుటుంబాలకు జనసేన పార్టీ తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు జరిపి, కారణాలు వెలికితీసి, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రయాణికుల ప్రాణభద్రతను కాపాడే దిశగా రోడ్డు రవాణా శాఖ కఠిన నిబంధనలను అమలు చేయడం అత్యవసరం. ప్రతి ట్రావెల్స్ సంస్థ తమ వాహనాలను సకాలంలో టెక్నికల్ ఇన్స్పెక్షన్ చేయించుకోవడం తప్పనిసరి చేయాలన్నారు. ఈ విపత్తుతో బాధపడుతున్న కుటుంబాల పక్కన ప్రభుత్వం నిలబడి, తగిన పరిహారం చెల్లించడంతో పాటు, మృతుల కుటుంబాలకు సకల రకాల సహాయాన్ని అందించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివి

## యస్ఐ శివ..

**బెళుగుప్ప, అక్టోబర్ 24:**
శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని యస్ఐ శివ పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం పరిధిలోని వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు పోలీస్ సేవలు, తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యస్ఐ శివ మాట్లాడుతూ ప్రతిరోజు ఎన్నో ఒత్తిడిలను తట్టుకొని, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా, ప్రజలందరూ నిశ్చింతగా ఉండే విధంగా పోలీసులు పడే శ్రమను గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన, వకృత్వపు, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తామని ఎస్సై శివ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఎస్సై మహేష్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో మాట్లాడుతున్న యస్ఐ శివ

# జిల్లాను అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలుపుదాం

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**ఆత్మకూరు, అక్టోబర్ 24:**



మంత్రి అనంను కలిసిప కలెక్టర్ హిమాన్షు శుక్లా

అన్ని రంగాల్లో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం కలిసి కృషి చేద్దామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించారు. శుక్రవారం నెల్లూరు సంతపేటలోని దేవాదాయ శాఖా మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే గత ఐదు రోజులుగా జిల్లాలో కురిసిన భారీవర్షాల ప్రభావం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న తక్షణ చర్యల వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. ముఖ్యంగా భారీ వర్షాల నేపథ్యంలో సోమశిల ప్రాజెక్ట్ ,తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకున్న చర్యలు, ఎప్పటికప్పుడు డ్రైన్స్ పూడికతీయడంతో వాహనదారులు, పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని మంత్రి ఆనం కలెక్టర్‌కు సూచించారు.

# కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం

## రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శ..

**నెల్లూరు, అక్టోబర్ 24:**

కర్నూలు శివార్లలోని చిన్న టేకూరు వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్న పిల్లల సహా 19 మంది సజీవ దహనం కాగా 27 మంది సురక్షితంగా బయటపడ్డారు.అందులో ఒకే కుటుంబానికి చెందిన 4 గురు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం చాకలకొండ పంచాయతీ పరిధిలోని గొల్లవారి పల్లెకు చెందిన రమేష్, అనూషతో సహా వారి ఇద్దరు చిన్నారులు మున్విత,మనీష్ తో సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందటం అత్యంత బాధాకరం ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి..



**ఆత్మకూరు, అక్టోబర్ 24:**

తుఫాను ప్రభావంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఎడగారులో పంటలు సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలతో నియోజకవర్గవ్యాప్తంగా వరి, మిర్చి, ఆకుకూరలు, పత్తి, వేరుశెనగ, సజ్జ తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు రైతులు తెలుపుతున్నారని, చేతికొచ్చిన పంట నీటి పాలైందని ఆవేదనగా ఉన్నారన్నారు. పంటసాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు ప్రస్తుత వర్షాలతో పంట నష్టపోయి అప్పుల పాలవుతారని, పంట నష్టాలను సమగ్రంగా వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలన్నారు. చేతికి అందివచ్చిన పంటకు నష్టం జరగడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎరువులు కూడా సక్రమంగా అందక రైతులు ఎన్నో ఇబ్బందులు పడి పంటలు పండించారని, ఆరుగాలం శ్రమించి కష్టపడి ఎడగారు సాగు చేసిన పంటలు తుఫాను వర్షాలతో దెబ్బతిన్నాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో 2316 ఎకరాల్లో వరి, 87 ఎకరాల్లో మిర్చి, 90 ఎకరాల్లో ఆకుకూరలు, 130 ఎకరాల్లో పత్తి పంట, సజ్జ, వేరుశెనగ పంటలు దెబ్బతిన్నట్లు అధికారిక లెక్కల ద్వారా తెలిసిందని, అయితే అధికారులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి రైతుకు సంబంధించిన ప్రతి పంటను పక్కగా అంచనాలు తయారుచేసి సమగ్ర నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలన్నారు.నష్టపోయిన ప్రతి రైతుకు పంటకు సరైన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# దారకానిపాడు ఘటన బాధితులకు పరామర్శ

## బాధితులకు ప్రభుత్వం అండ..
## రూ.2 లక్షల ఆర్థిక సహాయం ..
## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 24 :**

గుడ్లూరు మండలం దారకానిపాడులో జరిగిన హత్యోదంతంలో బాధితులకు అండగా ఉంటామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో కలిసి నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లోచికిత్స పొందుతున్న తిరుమలశెట్టి భార్గవ్ ను పరామర్శించారు.భార్గవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు.అతని కుటుంబ సభ్యులకు 2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు ని హత్య చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక సహాయం, భూమి అందజేసినట్లు చెప్పారు.పరామర్శలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భార్గవ్ ను పరామర్శించిన ఎంపీ వేమిరెడ్డి

# సోమశిల జలాశయం నుండి నీరు విడుదల

## 62,000 క్యూసెక్కుల నీటి విడుదల..
## లోతట్టు ప్రాంతాల పజలను అప్రమత్తం చేసిన అధికార యంత్రాంగం..

**సంగం, అక్టోబర్ 24:**

సోమిశిల జలాశయం నుండి 6.7.8.9. గేట్ల ద్వారా పెన్నా నదికి 62,000 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నీరంతా దిగు భాగం లో ఉన్న సముద్రం పాలు అయ్యేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. సంగం ఆనకట్ట వద్ద ఇప్పటికే బీరా పేరుకు. బొగేరు సంబంధించి 70 క్యూసెక్కుల నీటిని దిగువ భాగానికి విడుదల చేశామని ఆ శాఖ అధికారులు తెలుపుతున్నారు. మండల పరిధిలోని కోలగట్ల. వీర్ల గుడిపాడు గ్రామపంచాయతీలలో ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసు రెవెన్యూ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి ఉన్నారు. అదేవిధంగా డివిజనల్ అధికారి తన పరిధిలో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడం కూడా జరిగిందని సమాచారం తెలుస్తుంది. పెన్నా నటి పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా జలాశయం నీటితో పాటు బీరా పేరు బొగేరు ఒకే కలయ కై వాగులు వంగలు ఉప్పొంగుతున్నాయి. పె రమణ. రాకపోకలు అంతరాయం కలిగింది.

ఇటీవల భారీ వర్షాలు కురవడంతో బి రా పేరు బొగేరు కలయిక ఉప్పొంగి పే రమణ వాగు వద్ద ప్రజలు దాటేందుకు అవకాశం లేకుండా



నదీ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్



నదీ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్

పోయిందని అధికారు లు తెలుపు తున్నారు. మరోపక్క రెవెన్యూ యంత్రాంగం పోలీసులు అక్కడ ఎటువంటి ప్రమాదం జరగనీయకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో స్థానిక గ్రామస్తులు ఊపిరి తెలుసుకోవడం జరిగిందని సమాచారం.

జలాశయాన్ని పరిశీలించిన డీఎస్పీ..

జలాశయం పై భాగం నుంచి వస్తున్నటువంటి వరద నీరును ఎప్పటికప్పుడు అధికారుల వద్ద నుండి సమాచారం సేకరిస్తున్న డి.ఎస్.పి అధికారివేణుగోపాల్. రెవిన్యూ అధికార యంత్రాంగం. పోలీస్ యంత్రాంగం ఇబ్బందులు కలిగిన ఎడల వెంటనే సహాయ చర్యల కొరకు అధికారుల వద్ద ఉన్న ప్రభుత్వ నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా అధికార యంత్రము కోరుతున్నారు.

వరద ప్రవాహాన్ని పరిశీలించిన దేశం పార్టీ నాయకులు..

గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురవడం మరోపక్క బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడం తో వాగులు, వంకలు, ఉప్పడంతో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసేందుకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీన ర్ బాణా శ్రీనివాసులు రెడ్డి. సంఘం సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్. సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు. తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టు విజే కృష్ణారెడ్డి పర్యటించారు.

ఈ సందర్భంగా కోలగట్ల ఎస్సీ కాల నీ అన్నారెడ్డి పాలెం ఎస్టి కాలనీ పల్లి పాలెం సంగం బ్యారేజీ వద్ద ఉన్న ఇరిగేషన్ అధికారులతో మాట్లాడటం జరిగింది. ఇరిగేషన్ అధికారుల వద్ద నుండి నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెరమణ వద్ద రాకపోకలపై అక్కడ ఉన్నటువంటి అధికార యంత్రాంగం తో మాట్లాడి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

# బస్సు ప్రమాదం ఘటన దురదృష్టకరం..

## భార్యాభర్త ఇద్దరు పిల్లలు సజీవ దహనం..
## గోళ్లవారిపల్లెలో విషాదఛాయలు..
## పార్థివ దేహాలు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు..
## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..
## పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(వింజమూరు), అక్టోబర్ 24:**

హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాద దుర్ఘటన.. దురదృష్టకరమని, అత్యంత బాధాకరమని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వింజమూరు మండలం గోళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన, గోళ్ల మాలకొండయ్య, సుశీల దంపతుల కుమారుడు గోళ్ల రమేష్(31) ఆయన భార్య అనూష (27) వారి కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4) బస్సు ప్రమాదంలో మృతి చెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, శుక్రవారం ఉదయం గోళ్ల వారి పల్లె గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో ఫోన్ ద్వారా మాట్లాడి, డీఎన్ఏ టెస్టులకు సంబంధించి ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని తెలిపారు. ఇక్కడ నుండి కర్నూలుకు పంపించేందుకు ప్రభుత్వ వాహనంతో పాటు, పోలీస్ కానిస్టేబుల్‌ను పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతుల కుమారుడు, రమేష్ కోడలు అనూష ఇద్దరు పిల్లలు శశాంత్, మాన్విత్, ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. వారిని తీసుకొచ్చేందుకు ఏర్పాటులు చేసినట్లు తెలిపారు. మాలకొండయ్య కు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు కాగా కుమారుని కుటుంబం మొత్తం నలుగురు బస్సు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. గోళ్ల మాలకొండయ్య కుమార్తె ధనమ్మ కుమార్తె అనూషను తమ కుమారుడు రమేష్ కు ఇచ్చి వివాహం చేసినట్లు తెలిపారు. ధనమ్మకు కూతురు కొడుకు ఉండగా, కొడుకు అనారోగ్యం కారణంతో చనిపోయాడని, ఇటీవల భర్త గుత్తా శ్రీనివాసులు చనిపోగా, బస్సు ప్రమాదంలో కుమార్తె కూడా మృతి చెందినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీలో



బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన రమేష్ భార్య, పిల్లలు



బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన రమేష్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

క్రియాశీలకంగా ఉన్న ఈ కుటుంబానికి ప్రభుత్వ పరంగా నేను సొంత కుటుంబం లాగా చూసుకుంటానని తెలిపారు. రమేష్ వ్యాపార రీత్యా బెంగళూరులో ఉండగా, దీపావళికి సొంత గ్రామానికి వచ్చి, దీపావళి పండుగ చేసుకొని వెళ్లారని, ఇంతలోనే ఈ దుర్ఘటన జరగడం, అత్యంత బాధాకరమన్నారు. దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన నేలకుర్తి రమేష్, కుటుంబంతో కలిసి ఈ కుటుంబం టూర్ కు వెళ్లారని, టూరు ముగించుకొని బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కొత్తపేటకు చెందిన రమేష్ భార్య ఇద్దరు బిడ్డలు బస్సులో నుండి దూకారని, వీరిని కూడా కాపాడే క్రమంలో, ఒక్కసారిగా బస్సులో తొక్కిసలాట జరగడంతో కాపాడలేకపోయినట్లు రమేష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జరిగిన బస్సు ప్రమాద సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, వారితో కూడా నేను మాట్లాడడం జరిగిందని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, యువ నాయకులు మారినేని రామకృష్ణ, చాకలి కొండ గ్రామ నాయకులు, బిజెపి నాయకులు స్థానిక గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## బురదను సైతం లెక్క చేయకుండా
## పెన్నానది కరకట్ట పరిశీలన ..
## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 24 :**

పెన్నానది పరివాహక ప్రాంతాలకు రక్షణగా వున్న పొర్లు కట్టల తాత్కాలిక మమత్తులకు నిధులు కేటాయించి మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.బురదను సైతం లెక్క చేయకుండా బుచ్చిరెడ్డి పాళెం మండలం జొన్నవాడ సమీపంలోని బాపనపాడు గ్రామం వద్ద ఇటీవల పడ్డ వర్షాలకు కోతకు గురైన కరకట్టను ఆమె పరిశీలించారు. 2021 లో పెన్నానదికి భారీ వరదలు వచ్చిన సందర్భంగా బాపనపాడు వద్ద పొర్లుకట్టకు గండి పడ్డ విషయాన్ని స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వరదల కారణంగా గండ్లు పడి ఊళ్లకు ఊళ్లు ముంపుకు గురైన గతనుభవాలు పునరావృత్తం కాకూడదన్న ఉద్దేశంతోనే కోవూరు నియోజకవర్గ పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంత పొర్లు కట్టలకు తాత్కాలిక మరమత్తులు చేపట్టామన్నారు. ఈ నెల 28 న భారీ తుఫాను వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యలో రేపటి నుంచే మర్మత్తుల పనులు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు.

గత ప్రభుత్వ హయాంలో కరకట్టల గండ్లు పూడ్చే పనులు నాసిరకంగా చేయబట్టే నేడు ఈ పరిస్థితి వచ్చిందనన్నారు.15 లక్షలు వెచ్చించి చేయనున్న బాపనపాడు, మినగల్లు పొర్లుకట్టల తాత్కాలిక మమర్మత్తులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే



పెన్నానది కరకట్టలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ప్రశాంతిరెడ్డి రెడ్డి సూచించారు. సాగునీటి సంఘ అధ్యక్షులు, గ్రామ నాయకులు కరకట్టల మరమత్తు పనులను పర్యేక్షించాలని ఆమె పేర్కొన్నారు.బలహీనంగా వున్న పొర్లుకట్టలతో పెన్నా నది పరిసర గ్రామాలకు ముప్పు వుందని ప్రభుత్వం దృష్టికి తేగానే స్పందించి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. అభివృద్ధి, సంక్షేమాలతో పాటు ప్రజల క్షేమం కోరే మానవతావాదిగా ఆమె సిఎం చంద్రబాబు నాయుడు ని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, కాగులపాడు సర్పంచ్ సురేష్, స్థానిక నాయకులు శంకర్, ప్రసన్నకుమార్ రెడ్డి, సుధాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

# వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పోస్టర్ ఆవిష్కరణ

## జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ..

**నెల్లూరు, అక్టోబర్ 24:**

రైతులు పండించే రబీ పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. కనీస మద్దతు ధరలు రైతులకు తెలియజేసేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన పోస్టర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ పోస్టర్లను రైతులకు తెలిసే విధంగా ప్రతి మండల కేంద్రంలోని రైతు కేంద్రం, రెవెన్యూ కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్, వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రాల్లో రైతులకు తెలిసే విధంగా ప్రదర్శించాలన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఏఈ అనిల్

**నెల్లూరు,అక్టోబర్ 24:**



మనుబోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. ముఖ్యంగామూడు రోజులుగా కురుస్తున్న ఎరతరపలేని వర్షాల కారణంగా విద్యుత్తు శాఖకు మనుబోలు మండలంలో బాగా ఇబ్బందికరంగా మారిందన్నారు. వర్షంతో పాటు మెరుస్తున్నటువంటి భారీ ఉరుముల కారణంగా 11 కెవి మరియు 33 కెవి లైన్ పిన్ ఇన్సులేటర్లు పేలిపోయిందన్నారు. ఈ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. విద్యుత్ సిబ్బంది రాత్రనకా పగలనకా అహర్నిశలు శ్రమించి మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేశారన్నారు. వర్షాకాలంలో స్తంభాలు గాని, ట్రాన్స్ఫార్మర్లకు గాని, దగ్గరగా పోవద్దని, తడిచేతులతో మీ యొక్క ఎలక్ట్రికల్ స్విచ్‌లు, మోటారు స్టార్టర్లు , ఏ ఇతర విద్యుత్తు పరికరాలను పట్టుకోవద్దన్నారు. పశువుల కాపరులు విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని అన్నారు.



నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేస్తున్న ఎస్‌కెబి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు

# ఘనంగా అమెర కుల్సుం జన్మదిన వేడుకలు

**నెల్లూరు, అక్టోబర్ 24:**

ఎస్‌కేబి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ హాజీ మొహమ్మద్ హనీఫ్ మనవరాలు అమెర కుల్సుం జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్‌లు ఎస్‌కేబి చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ అల్లావుద్దీన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లావుద్దీన్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అమెర కుల్సుం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటూ నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజీ మహమ్మద్, హనీఫ్, ప్రో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఎపి స్టేట్ వర్కింగ్ చైర్మన్, మరియు న్యాయ సలహాదారుడు సి హెచ్. శ్రీనివాసులు,ఏపీ స్టేట్ ప్రో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ మహిళా చైర్మన్ కొప్పాల.ప్రమీల, నజీర్ బాషా , కరీమా ,తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరు పోలీస్ స్టేషన్లో సంతకాలు పెట్టిన మాజీ మంత్రి ప్రసన్న, వీరి చలపతిరావు

# కొడవలూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రసన్న కుమార్ రెడ్డి, వీరి చలపతిరావు

**నెల్లూరు, అక్టోబర్ 24:**

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావుతో పాటు, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మరో18 మంది వైసీపీ నాయకులపై నమోదైన కేసులో నెల్లూరు జిల్లా కోర్టులో బెయిల్ మంజూరైన నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, వైసీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు శుక్రవారం కొడవలూరు పోలీస్ స్టేషన్‌కి వచ్చారు. సిఐ సురేంద్ర బాబు, ఎస్ఐ కోటిరెడ్డిల సమక్షంలో సంతకాలు పెట్టారు.

# గూగుల్ టెక్నాలజీతోనే యువత భవిష్యత్తు

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ..**



**రామకుప్పం, అక్టోబర్ 24:**
రాష్ట్రానికి గూగుల్ టెక్నాలజీ రావడంతో యువతకు మంచి భవిష్యత్తు ఉందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖకు గూగుల్ వస్తే వైసిపి క్రెడిట్ కొట్టేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డేటా సెంటర్ నిర్మాణానికి 130 ఎకరాలు కేటాయించడంతోపాటు అనేక రాయితులు కూడా టిడిపి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2019లో సీఎం చంద్రబాబు సంస్థకు అప్పట్లో శంకుస్థాపన చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానాలు అపారమైన వసతులకు ఆకర్షితులై మంత్రి లోకేష్ కృషి ఫలితంగా విశాఖలో 1జిడబ్ల్యూ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ క్లౌడ్ ముందుకొస్తే దీనిని కూడా అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేస్తున్నారన్నారు. కుట్రలు ఫలించకపోవడంతో క్రెడిట్ ను కొట్టేందుకు జగన్ రెడ్డి ప్రయత్నించారు. రాష్ట్రానికి ఐటీ సంస్థలు రావడానికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.

# కొబ్బరి చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

**రామకుప్పం, అక్టోబర్ 24:**
కొబ్బరి కాయల కోసం చెట్టు ఎక్కి కాలు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు ,పోలీసులు కథలో మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని సింగసముద్రం పంచాయతీ చింతమా నత్తం గ్రామానికి చెందిన శంకరప్ప (50) శుక్రవారం సాయంత్రం కొబ్బరికాయల కోసం చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.



మృతి చెందిన శంకరప్ప

# బస్సు దగ్ధం అత్యంత బాధాకరం

**రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ ..**

**రోళ్ల, అక్టోబర్ 24 :**
కర్నూలు జిల్లాలో ప్రైవేటు బస్సు దగ్ధం ఘటన తీవ్రంగా కలచివేసిందని, . క్షేమంగా తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ప్రజల జీవితాలు బస్సులో బుగ్గిపాలు కావడం అత్యంత బాధాకరమని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ తెలిపారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నాను అత్యవసర మార్గం ద్వారా ప్రాణాలతో బయటపడిన క్షతగాత్రులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.



# 26న గిరిజన ప్రజాచైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం

**గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి ..**
**ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్..**

**మదనపల్లె, అక్టోబర్ 24 :**
ప్రజా చైతన్యయాత్ర రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 26న అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకరనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముందుగా గిరిజన ప్రజా చైతన్య యాత్ర గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ..గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు పూర్తి కావస్తున్న కూడు,గూడు లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని, రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకరనాయక్ కోరారు. నేటికీ గిరిజనులకు ఆధార్ కార్డు లేకపోవడం కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకోసం..మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచుకోక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. 1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిత్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా సంఘటిత పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడిత్యా శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సంఘం అన్నమయ్యజిల్లా నాయకులు నాగూ నాయక్, కృష్ణగోపాల్ నాయక్, చిన్ని నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు మూడే ప్రసాద్ నాయక్, సోమశేఖర్ నాయక్, నాగే నాయక్, సురేంద్ర నాయక్, లక్ష్మా నాయక్, మంగే నాయక్, నరసింహ నాయక్, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




గిరిజన ప్రజా చైతన్యయాత్ర పోస్టరు ఆవిష్కరిస్తున్న మాజీ ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకరనాయక్, గిరిజనులు

# గ్రామీణ ప్రజల ఆర్థిక స్వావలంబనకు కృషి

**శ్రీ నారవమాను గంగమ్మ ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి..**
**సర్పంచ్ పసుపులేటి చలపతి, పసుపులేటి కుమార్ రాయల్..**

**మదనపల్లె, అక్టోబర్ 24 :**
గ్రామీణప్రాంతాలలో ప్రజలు, మహిళలు, రైతుల ఆర్థిక స్వాలంబనకై కృషిచేస్తామని పొన్నూటిపాళెం సర్పంచ్ చిప్పిలి చలపతి రాయల్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం పొన్నూటిపాళెం పంచాయతీ చిప్పిలి గ్రామదేవత శ్రీ నారవమాను గంగమ్మ ఆశీస్సులతో మండల, గ్రామీణ ప్రజలకు మంచి జరగాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి రాయల్, ఆయన తనయుడు పసుపులేటి కుమార్ రాయల్ ఆకాంక్షించారు. పొన్నిటిపాళెం పంచాయతీ, పనసమాకులపల్లిలో వెలసిన శ్రీనారవమాను గంగమ్మ ఆలయం జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసుకుని ఆలయంలో అమ్మవారు పునఃప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించి మండలం రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం అమ్మవారికి అభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, తనయుడు పసుపులేటి శశి కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాలతో సర్పంచ్ కుటుంబసభ్యులను సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్మించిన నారవమాను గంగమ్మ ఆలయం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. శక్తి మహిమ కలిగిన అమ్మవారి దర్శనం చేసుకోవడం వలన.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి గాంచారన్నారు. అమ్మవారి కృపా కటాక్షములతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మణికుమార్, సుశీల, జి.వి. నాయుడు, రాజ్‌కుమార్, చిప్పిలి మల్‌రెడ్డి, బీవైఎస్ పునీత్, శ్రీనివాసులు, పతి, కదిరప్ప, రఘుపతి నాయుడు, చిరు పాల్గొన్నారు.



పనసమాకులపల్లి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ చలపతి, గ్రామస్థులు

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**రామకుప్పం, అక్టోబర్ 24:**
పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో 48 రకాల ఉచిత రక్త పరీక్షలు చేపట్టినట్లు టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పల్లికుప్పం గ్రామంలో రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమేహం, లివర్ ప్రొఫైల్స్, కిడ్నీ, కొలెస్ట్రాల్, సి బి సి తదితరవాటికి రక్త పరీక్షలు సేకరించారు. ఏ ప్రభుత్వంలోను లేని విధంగా ప్రజల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకున్నారు. అలాగే మండలంలోని విజలాపురం ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బల్ల గ్రామపంచాయతీలో 30 మందికి రక్త పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు చంద్రారెడ్డి ,అప్పల, సుబ్రి, సతీష్, మురళి, కృష్ణ, ప్రసాద్, వైద్య సిబ్బంది బాలు, రాధా ,శ్రావణి ,సంధ్య తదితరులు పాల్గొన్నారు .



పల్లికుప్పంలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది




సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# మదనపల్లెకు 30 వర్క్‌షెడ్లు, మగ్గాల పరికరాలు మంజూరు

**నేడు ఎమ్మెల్యే సారథ్యంలో పంపిణీ..**
**జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి..**

**మదనపల్లె, అక్టోబరు 24:**
భారత ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ 2023-24 సంవత్సరానికి.. 4 స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకాలను మదనపల్లి నియోజకవర్గంలోని కోళ్ల బైలు, రాజానగర్, నీరుగట్టువారిపల్లి, మదనపల్లి రూరల్ ప్రాంతాలకు మంజూరు చేశారని శుక్రవారం జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.580.14 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో ఈ పథకం క్రింద మోటరైజ్, పర్న వెల్డింగ్ డబ్బా మిషన్లు, గుంత మగ్గాలు, ఫ్రేం మగ్గాలు, 240 హుక్స్ జాక్ కార్డు, ఎలక్ట్రానిక్ జాకార్డు మెషిన్, మోటరుతో కూడిన లిస్టింగ్ మిషన్ 3 లివర్, 2 లివర్ పరికరాలు మొదలైనవి చేనేత కార్మికులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద చేనేత లబ్ధిదారులు కోరిన పరికరాల మొత్తం విలువలో 10 శాతం వారి వాటా కింద చెల్లిస్తే.. మిగిలిన 90శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. ఇందులో మొదటి విడతగా 425 మంది క్లస్టర్ సభ్యులకు చేనేత మగ్గాలు, ఇతర మగ్గాలు సంబందిత పరికరాలను పంపిణీ చేయుడానికి రూ.228.522 లక్షల మంజూరు చేశారని తెలిపారు. తద్వారా మొదటి విడతలో మంజూరైన మొత్తం పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయబడుతాయని అలాగే అర్హులైన 30 మంది చేనేత కార్మికులకు 30 వర్క్ షెడ్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క వర్క్ షెడ్డుకు రూ.1,20,000లు మంజూరు చేసి ఈ మొత్తం నిధులను కూడా కేంద్ర ప్రభుత్వ వాటా నుండి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందులో లబ్ధిదారులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నాలుగు క్లస్టర్ సభ్యులకు చేనేత మగ్గాలు, ఇతర మగ్గం పరికరాలను ఈ నెల 25న మదనపల్లి పట్టణం మారుతీ నగర్, శ్రీఆంజనేయ స్వామి గుడి వెనుకవీధిలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే పంపిణీ చేస్తారన్నారు. సంబంధిత లబ్ధిదారులు హాజరై పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రాధాకృష్ణను సన్మానిస్తున్న కెంచయాదవ్

# యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణకు ఘన సన్మానం

**మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పకెంచు యాదవ్..**

**అగళి, అక్టోబర్ 24 :**
మడకశిర మున్సిఫ్ కోర్ట్ న్యాయవాది, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సోదరులు గుండుమల రాధాకృష్ణను యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మడకశిర ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచు యాదవ్ శుక్రవారం రాధాకృష్ణను కలసి శాలువా కప్పి పూలమాలలు వేసి పసుపు రంగు కిరీటాన్ని ధరింపజేసి ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెంచు యాదవ్ మాట్లాడుతూ సోదర సమానులైన న్యాయవాది రాధాకృష్ణను యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో చెంచు యాదవ్ తో పాటు అగళి మండల ఉపాధి హామీ సిబ్బంది ఏపీవో మంజునాథ్,టెక్నికల్ అసిస్టెంట్ దేవగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.



రాధాకృష్ణను సన్మానించిన అగళి మండల ఉపాధి హామీ సిబ్బంది

# పీపీ విధానం నాటి వైఎస్సార్ చొరవే..

**2018లోనే జిల్లాకో మెడికల్ కళాశాల మంజూరు**
**పీపీపీ విధానంతో వైద్య కళాశాల అభివృద్ధికి నాంది**
**దేశవ్యాప్తంగా పీపీపీ విధానంతో 108, 104 వైద్యసేవలు..**
**అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ నైజం.**
**ఏపీలో వైద్యకళాశాల భవన నిర్మాణంలో కమీషన్ల కక్కుర్తి..**
**కేంద్ర ప్రభుత్వ నిధులు స్వాహా చేసిన వైసీపీ..**
**అవగాహన లేకుండా విమర్శలు..**
**బీజేపీ జాతీయ నేత చల్లపల్లి నరసింహారెడ్డి..**
**బీజేపీ మైనారిటీ నేత డాక్టర్ అజంతుల్లా ఖాన్ ..**

**మదనపల్లె, అక్టోబర్ 24 :**
వైద్యం అందరికీ భాగస్వామ్యం చేస్తూ.. ఆరోగ్యశ్రీ, 108, 104 వాహన సేవలను భారతదేశంలో మొట్ట మొదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం, అది భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అంచెలంచెలుగా అమలు చేసి నేటికీ పీపీపీ విధానంలో నడుస్తున్న విషయం మాజీ సీఎం జగన్‌కు తెలియదా అని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, మైనారిటీ నాయకులు డాక్టర్ అజమతుల్లా ఖాన్ మండిపడ్డారు. గత అయిదు సంవత్సరాలు రాష్ట్ర పరిపాలన చేసిన మాజీ సీఎం జగన్మోహనరరెడ్డికి పీపీపీ(ప్రభుత్వ, ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంపై అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. 2018లోనే నాటి ప్రధాని నరేంద్రమోడి అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో కమీషన్ల కక్కుర్తి పడిన వైసీపీ నేడు పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల అభివృద్ధిని అడ్డుకోవడం వారి అవివేకం అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో బీజేపీ జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ నైజమా.? ప్రజా అవసరాల కోసం కాకుండా ప్రతిపక్ష హోదా లేని వైసీపీ స్వార్ధాలు నేడు బయట పడుతున్నాయని అన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అత్యధికంగా కార్పొరేట్ ఆస్పత్రులపై నోరుమెదపని వామపక్ష పార్టీ నాయకులు, పిపిపి విధానంపై వైసీపీ, వామపక్షాలు మదనపల్లె వేదికగా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైద్యకళాశాల ఏర్పాటుకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిధులను స్వాహా చేసిన వైసీపీ.. నేడు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమో.వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి, డాక్టర్ అజంతుల్లా ఖాన్ ధ్వజమెత్తారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని, ప్రతిపక్ష హోదా లేని వైఎస్సార్సీపీ, ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీటు కూడా లేని వామపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణాల ప్రతిపాదన తీసుకు వచ్చిందన్నారు. అందులో భాగంగానే ఏపీకి 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తూ.. వీటి నిర్మాణానికి 2019లో రూ.8,840 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. అయితే నాటి వైసీపీ ప్రభుత్వం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుచేసి మిగిలిన నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. అంతేకాకుండా నాబార్డ్ సైతం మెడికల్ కళాశాలల నిర్మాణానికి 15 శాతం రుణాలు ఇచ్చిందన్నారు. వీటిని సైతం ఆ పార్టీ నాయకులు స్వాహా చేశారని ఆరోపించారు. మెడికల్ కళాశాల పేరిట నిధులను దుర్వినియోగం చేసి, ప్రస్తుతం పీపీపీ విధానంపై వైసీపి నేతలు విమర్శలు.. దెయ్యాలు వేదాలు వల్లినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. దీనికి తోడు వైకాపాకు వామపక్ష నాయకులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే వామపక్ష పార్టీల విధానమా అని ప్రశ్నించారు. దేశంలో ఆ పార్టీలు త్వరలో కనుమరుగు కావడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. పీపీపీ విధానం అంటే "పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్" అని ఇందులో కేంద్ర ప్రభుత్వం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వంతున వైద్యకళాశాలలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది అనగా 2026 నాటికి మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేసి తరగతులు ప్రారంభించడమే లక్ష్యంగా పీపీపీ విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మదనపల్లి మెడికల్ కళాశాలపైన ప్రత్యేక చొరవ చూపుతున్నారని, కళాశాలను త్వరగా పూర్తిచేసి వచ్చే ఏడాదిలో ప్రారంభించే దిశగా పట్టుదలతో ఉన్నారన్నారు. కళాశాల నిర్మాణం పూర్తయిన వెంటనే 150 ఎంబీబీఎస్ సీట్లు, 25 పీజీ మెడికల్ సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా 625 బెడ్లు రోగులకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓపిడి, రోగులకు మందులు పూర్తిగా ఉచితమన్నారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తోందన్నారు. ఇప్పటికైనా వైసీపీ, వామపక్షాలు అసత్య ఆరోపణలు మానుకొని, అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ మదనపల్లె పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, జిల్లా కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, జెట్టి కృష్ణయ్య వర్మ, పూల నాగరాజు, పిల్లస్వామి నాయక్, మఠం కిరణ్ కుమార్, శ్రీకాంత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ నేత చల్లపల్లి నరసింహారెడ్డి, మైనారిటీ నేత డాక్టర్ అజమతుల్లా ఖాన్ తదితరులు

# భారీ వర్షాలవల్ల ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు రెడ్ క్రాస్ చేయూత

**నెల్లూరు, అక్టోబర్ 24:**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నెల్లూరు నందు జనార్దన రెడ్డి కాలనీ బాలాజీనగర్ నందు ఇటీవల సంభవించిన భారీ వర్షాల వల్ల ఇళ్లను కోల్పోయిన 6 బాధిత కుటుంబాలకు నెల్లూరు రెడ్ క్రాస్ టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలు, దోమతెరలను మేనేజింగ్ కమిటీ మెంబర్ యలమూరి రంగారావు సహాయ సహకారాములతో బాధిత కుటుంబాలకు బియ్యం బస్తాలను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విపత్తు సమయంలో బాధితులకు ఎప్పుడు అండగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ ముందుంటుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్-చైర్మన్ చామర్తి జనార్దన రాజు, మేనేజింగ్ కమిటీ మెంబర్ %ం% కన్వీనర్ హాస్పిటల్ కో-ఆర్డినేటర్ యలమూరి రంగారావు మేనేజింగ్ కమిటీ మెంబర్ %ం% డిజాస్టర్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, రెడ్ క్రాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.


రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బాధిత గిరిజనులకు సాయం అందిస్తున్న దృశ్యం

# బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి బాధాకరం

## విపిఆర్ ట్రస్టు ద్వారా రూ.5 లక్షలు.. కాకర్ల ట్రస్ట్ ద్వారా రూ. 3 లక్షలు.. గొళ్ల మాలకొండయ్య కుటుంబానికి పరామర్శ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(వింజమూరు), అక్టోబర్ 24:**
కర్నూలు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో వింజమూరు మండలం గోళ్లవారిపల్లె గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందిన విషయం తెలుసుకున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం గోళ్ళ రమేష్ తండ్రి గోళ్ళ మాలకొండయ్యను,ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. పెద్దాయన మాలకొండయ్య ను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయన్నారు. ఆయన కష్టార్జితంతో నలుగురు అన్నదమ్ములకు జీవితాన్ని ఇచ్చారని, ఒకే ఒక కుమారుడు,గోళ్ల రమేష్ కోడలు అనూష మనవడు శశాంక్ మనవరాలు, మన్విత్ ను కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి దుర్ఘటన మరెవరికి రాకూడదని తెలిపారు. మాల కొండయ్య పెద్ద కూతురు ధనమ్మ భర్తను కుమారుడిని కోల్పోయి ఉందాని ఉన్న ఒక్క కుమార్తె కూడా ఈ ప్రమాదంలో మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, నా వంతు సహాయంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షలు అందజేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయం నుండి అదే గ్రామంలో వారి ఇంటి వద్ద ఉండి అన్ని ఏర్పాట్లు చేస్తూ వారి కుటుంబానికి అండగా నిలిచిన తీరును అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఇంచార్జ్ మంత్రి ఫరూక్ బస్సు ప్రమాద ఘటన గురించి, మృతుల వివరాలను తెలుసుకొని ఫోన్ ద్వారా విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు తెలిపారు. పార్టీ పరంగా సభ్యత్వం ఇన్సూరెన్స్ వేగంగా వచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మృతదేహాలను తీసుకువచ్చేందుకు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంత్యక్రియలకు కూడా ఏర్పాట్లు చేస్తున్నానని వారి అంతిమయాత్ర వరకు ఉండడమే కాకుండా వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంతిమ యాత్రకు అయ్యే ఖర్చు తోపాటు మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు. తోడుగా ఉన్న మండల నాయకులకు గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎల్వీ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, యువ నాయకులు మారినేని రామకృష్ణ,వెంగసనాయుడు, గొడుగులూరి రామకృష్ణ , మల్లంపాటి కొండయ్ నాయుడు, మల్లంపాటి కొండలరావు, భాస్కర్ రెడ్డి, దిండు నారాయణ, డాక్టర్ వెంకటేశ్వర్లు , కూటమి నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రమేష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపి వేమిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల

# గోళ్ల రమేష్ కుటుంబానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య పరామర్శ

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్ ద్వారా స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పిన వెంకయ్య నాయుడు..

**ఉదయగిరి(వింజమూరు), అక్టోబర్ 24:**
కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వింజమూరు మండలం గోళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు శుక్రవారం గోళ్ళ రమేష్ తండ్రి గోళ్ళ మాలకొండయ్యతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. బాధితుడు మాలకొండయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రమాద విషయం తెలుసుకున్నప్పటి నుండి మా ఇంటి వద్ద ఉండి, ధైర్యం చెబుతూ, ఆందోళన చెందుతూ బాధపడుతున్నాడని కష్ట సమయంలో ఎమ్మెల్యే అండ మరువలేనిదని వెంకయ్య నాయుడు కి తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని అడిగి ప్రమాద విషయాలను, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ చర్యల గురించి తెలుసుకున్నారు. మానవ ప్రాణాలు విలువైనవని ఇలాంటి దుర్ఘటనలో మనందరికీ బాధ కలిగిస్తాయని ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దేవుడు వారికి ధైర్యం శాంతి కల్పించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సారెడ్డి యువ నాయకులు మారినేని రామకృష్ణ ,కామేపల్లి వెంకటరత్నం గొడుగులూరి రామకృష్ణ, గోళ్ళ వెంకటేశ్వర్లు, దిండు నారాయణ, డాక్టర్ వెంకటేశ్వర్లు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వెంకయ్యతో ఫోన్‌లో మాట్లాడుతున్న రమేష్ తండ్రి

# నీట మునిగిన మంగలి కట్ట జగనన్న కాలనీ

## మునిగిన ఆశలు.. కాలనీవాసుల అగచాట్లు..

**నెల్లూరు, అక్టోబర్ 24:**
బుచ్చి మున్సిపల్ పరిధిలోని మంగలి కట్ట హౌసింగ్ కాలనీ గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగింది, కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరి రోడ్లు,వీధులు చెరువులను తలపించగా, ప్రజలు రాత్రంతా భయాందోళనల్లో గడిపారు.ఈ కాలనీ తక్కువ ఎత్తులో ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తున్న నీరు ఇక్కడే నిలిచిపోతోంది. ఫలితంగా వందలాది ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి.కనీసం త్రాగునీరు వీధిదీపాలు కూడా లేకుండా అలమటిస్తున్నామని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, నాయకులు చుట్టం చూపుగా వస్తున్నారే తప్ప పరిష్కారం నోచుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు చెరువుల్ని తలపిస్తున్నాయని, నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడం వల్లే ఈ స్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.వర్షం పడ్డ ప్రతిసారి ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని కాలనీ ప్రజలు బాధను వ్యక్తం చేస్తున్నారు.అధికారులు నాయకులు శాశ్వత పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


మంగలి కట్ట జగనన్న కాలనీలో వర్షం కారణంగా ఎర్రమట్టి రోడ్లపై నిలిచిపోయిన నీరు


వాన నీటిలో కాలనీ


సోమిరెడ్డి నివాసంలో విందుకు హాజరైన డిప్యూటీ స్పీకర్‌రఘురామ కృష్ణమరాజు

# డిప్యూటీ స్పీకర్ రఘురామకు సోమిరెడ్డి ఆత్మీయ విందు

**నెల్లూరు, అక్టోబర్ 24:**
నెల్లూరు పర్యటనలో భాగంగా అల్లీపురం విచ్చేసిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజుకు అల్లీపురంలోని తన నివాసం వద్ద సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. సర్వేపల్లి నియోజకవర్గ నాయకులను డిప్యూటీ స్పీకర్‌కు పరిచయం చేశారు. నెల్లూరు చరిత్ర, రాజకీయాలు, విశిష్టతలు, పుణ్యక్షేత్రాలు, సందర్శనీయ స్థలాలు తదితర అంశాలను రఘు రామకృష్ణమరాజు ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు.

# గిరిజనులను ఆదుకోవడం బాధ్యత

## చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన .. గిరిజనులకు దుప్పట్ల పంపిణీ.. మన్నెమాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం ఎమ్మెల్యే సోమిరెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 24 :**
గిరిజనులను ఆదుకోవడం బాధ్యతగా తీసుకోవాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం శంకుస్థాపనకు విచ్చేశారు. అనంతరం గిరిజనులకు దుప్పట్లు గోడుకులు పంపిణీ తన చేతిలో మీదుగా చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద గిరిజనులకు దుప్పట్లు గోడుకులు ,పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన మన్నెమాల సుకుమార్ రెడ్డి ను అభినందించారు. తాను దీపావళి రోజు కూడా గిరిజనులతో నాయకులు పండగ జరుపుకోవాలని సూచించామని అన్నారు. నా ఎన్నికలు లేని ఏస్టీలు అనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొమ్మలపూడి గ్రామంలో సుమారు ఎనిమిది లక్షలు నగదు డ్రా చేసుకొని ఒక్క పక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అంటే ఆ కాంట్రాక్టర్లు తీసుకువచ్చి స్టేషన్ లో కూర్చో పెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వైకాపా హయాంలో మూడవ దశలు ఇళ్ల నిర్మాణాలను భారీ దోపిడీ జరిగిందని విమర్శించారు.15 లక్షల రూపాయలతో చెన్నకేశవ స్వామి ఆలయానికి శంకుస్థాపన చేయడం తన అదృష్టం అన్నారు. అంతకు ముందు మనెమాల శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా మేళ తాళాలతో ఎమ్మెల్యే సోమిరెడ్డి కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అధికారులు: ఏవో ముజీ మునిషా, డిప్యూటీ తాహసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ అరుణ్ తేజ,విద్యుత్ డి ఈ.సుబ్రహ్మణ్యం, విద్యుత్ ఏఈ అనిల్ కుమార్, హౌసింగ్ ఈఈ మోహన్ రావు, ఏఈ శరత్ కుమార్,నాయకులు: ఏఎంసి చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పిఏసిఎస్ ప్రెసిడెంట్ పి. రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, నూనె లక్ష్మయ్య, పద్మనాభ రెడ్డి,రాయపాటి కిరణ్, అమీర్ భాషా,సుధీర్, కోదండరామిరెడ్డి ,మధు నాయుడు, మురళి నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్టిబాబు, సాని వెంకట రమణయ్య , సర్వేపల్లి శివకుమార్, ఉమామహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంచలయ్య, ఉడత హరిబాబు యాదవ్, భక్తవత్సల రెడ్డి,పెనుమల రవీంద్ర రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

# బస్సు ప్రమాదం స్థలాన్ని సందర్శించిన అధికారులు

**ఆదోని అక్టోబర్ 24:**
కర్నూలు జిల్లా ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు వద్ద మంటల్లో దగ్ధమైన బస్సు దుర్ఘటన సమాచారం అందిన వెంటనే కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, జాయింట్ కలెక్టర్ నూరు ఇతర అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రయాణికులను ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. వెంటనే ఫోరెన్సిక్ నిపుణులను పిలిపించి 19 మంది మృతదేహాలను సంఘటనా స్థలంలోనే శవ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. గుర్తించిన మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించి ఏర్పాటు చేశారు.





# మంత్రి ఆనంతోసమావేశమైన 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్

**నెల్లూరు, అక్టోబర్ 24:**
నెల్లూరు పర్యటనలో భాగంగా 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్‌భారత్ విజన్ 2047 అమలులోనూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగాఅమలు చేయనున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న జాతీయ ఆహార భద్రత చట్టం, పూర్తి కావలసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సూచికలు, పీఎం ధన ధాన్య కృషి యోజన ప్రయోజనాలు అమలు కావలసిన నాలుగు జిల్లాల్లో తీసుకోవాల్సిన చర్యలు నూతన దేవాలయాల నిర్మాణం కోసం పునర్నిర్మాణం తదితర అంశాలపై చర్చ జరిగింది.


మంత్రి ఆనంతో సమావేశమైన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్

# మెడికల్ షాప్, చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభం

## మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి..

**అమరాపురం, అక్టోబర్ 24:**
అమరాపురంలో గౌడనకుంట గ్రామానికి చెందిన బుగుడేర కుటుంబీకులు ఏర్పాటుచేసిన మెడికల్ షాప్, కిరణ్ చిన్న పిల్లల ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో 8 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన కొత్త బోరు బావి , త్రాగునీటి పైప్లైన్ ప్రారంభం చేశారు. అనంతరం అలదపల్లి గ్రామ సమీపం నందు హంద్రీనీవా కాలువ పనులను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేవగానపల్లి ఈ. కృష్ణమూర్తి, జెడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తి, మాజీ జెడ్పీటీసీ కె నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మండల సీనియర్ నాయకుడు, మారుతి ప్రసాద్,, మదనకుంట రఘు, మాజీ సర్పంచ్ శకుంతప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతరాయ, క్లస్టర్ కో కన్వీనర్ మంజు నాథ్, క్లస్టర్ కో కన్వీనర్, చెన్నప్ప, క్లస్టర్ కో కన్వీనర్ నవీన్ కుమార్, మదనకుంట వీర కేశరాయప్ప, కిరణ్ చిన్న పిల్లల ఆసుపత్రి నిర్వాహకులు బుడుగెర మంజునాథ్, వలస బిసన్ నాగరాజు, వీరప సముద్రం కృష్ణమూర్తి, మంజునాథ్, అలదపల్లి పాండప్ప, రాజప్ప, మాజీ ఎంపిటిసి లింగరాజు, గొల్ల మారనపల్లి రామచంద్ర, హల్కూరు సీనప్ప, దేవగానపల్లి మంజునాథ్ యాదవ్, నాగనపల్లి మంజునాథ్, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.


మద్దనకుంట గ్రామంలో తాగునీటి బోరును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. పూజలో పాల్గొన్న గుండుమల

# చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవం

## వైయస్సార్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతా రాజు. .


**అమరాపురం, అక్టోబర్ 24:**
అమరాపురంలో చిన్న పిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు పాల్గొన్నారు. ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వైయస్సార్ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో గల అమరాపురంలో చిన్న పిల్లల ఆసుపత్రి లేక సమీప కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ, దావన గేర, ఇరియూర్, తుంకూర్, సిరా ఆసుపత్రులకు వెళ్లవలసి వచ్చేది ప్రస్తుతం వైద్యులు కిరణ్ మండల కేంద్రంలో ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హల్కూర్ కాంతరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సి.పి.మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, ఎంపిటీసీ నాగభూషణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




పూజల్లో పాల్గొన్న చిన్నపిల్లల వైద్యాధికారి కిరణ్ కుటుంబీకులు


మెడికల్ షాప్ చిన్న పిల్లల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైయస్సార్ సి.పి.రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు. కాంతరాజును సన్మానిస్తున్న దృశ్యం

# మహేశ్ రాజమౌళి మూవీ




ఎస్ఎస్ఎంబి 29 ప్రస్తుతం భారతీయ సినీ ఇండస్ట్రీలో క్రేజీ ప్రాజెక్ట్. మహేశ్‌బాబు కథానాయకుడిగా అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి ఎప్పుడెప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా? అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు కాల భైరవ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఆయన స్వరాలు సమకూర్చిన 'మోగ్లీ' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్‌డేట్‌ను ఇచ్చారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి సంగీత కార్యక్రమాలు మొదలైనట్లు తెలిపారు. నాన్నగారి సినిమాల్లో వర్క్ ఉంటే, కచ్చితంగా చెబుతారు. ముఖ్యంగా రికార్డింగ్ సెషన్స్‌కు వెళ్తా. ఎస్ఎస్ఎంబి 29కు సంబంధించి కూడా మ్యూజిక్ పనులు ఇటీవల మొదలయ్యాయి. నేను కూడా అందులో భాగమయ్యా అని అన్నారు. దీంతో మహేశ్ అభిమానులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి సంబంధించి అసలైన అప్‌డేట్ నవంబరులో రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. టైటిల్‌ను వెల్లడించడంతో పాటు, ఓ వీడియోను కూడా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులను కూడా పూర్తి చేశారట. హైదరాబాద్ వేదికగా ప్రెస్‌మీట్ లేదా ఈవెంట్‌ను నిర్వహించి వీడియోను విడుదల చేయనున్నారు. అప్పుడే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం అనువైన వేదిక కోసం చిత్ర బృందం శోధన మొదలు పెట్టింది. నెలాఖరులోగా దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వారణాశి నేపథ్యంగా సాగే కథతో రాజమౌళి దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# నవంబర్ 5న రాజాసాహెబ్ సింగిల్



నవంబర్5న రాజాసాహెబ్ ఫస్ట్ సింగిల్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన రాజాసాబ్ ఫస్ట్ గ్లిమ్స్, ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది. రెబల్ స్టార్ బర్త్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని సంగీత దర్శకుడు తమన్ ఆ మధ్య హింట్ ఇచ్చాడు కానీ ఎటువంటి అప్డేట్ ఇవ్వకుండా జస్ట్ పోస్టర్ తో సరిపెట్టారు మేకర్స్. దాంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పోయింట్ అయ్యారు. కనీసం ఫస్ట్ సింగిల్ రిలీజ్ ఎప్పుడు ఉంటుందని డేట్ కూడా చెప్పలేదని సొషల్ మీడియాలో కామెంట్స్ చేసారు. తాజాగా పీపుల్స్ మీడియా నిర్మించిన మరో సినిమా మోగ్లీ ఫస్ట్ సింగిల్ లాంచ్ లో నిర్మాత విశ్వప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ' రాజసాబ్ ఫస్ట్ సింగిల్ ను నవంబరు 5న రిలీజ్ చేస్తాము. అలాగే జనవరి 9న వరల్డ్ వైడ్ గా సినిమా రిలీజ్ అవుతుంది. రిలీజ్ కు ముందు రాజాసాబ్ సెకండ్ ట్రైలర్ ను రిలీజ్ చేస్తాం' అని అన్నారు. రెబెల్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఫస్ట్ సింగిల్ అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

# 31న ఓటీటీలోకి కొత్తలోక



చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ.ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.

# బాలయ్యతో గోపీచంద్ మలినేని మూవి

బాలయ్యకు వీరసింహ రెడ్డి వంటి సూపర్ హిట్ సినిమాను అందించిన గోపీచంద్ మలినేనితో మరో సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. రాయలసీమ నేపథ్యంలో వీరసింహ రెడ్డితో సూపర్ హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి సరికొత్త ప్రయోగానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాపై ఇప్పటి నుండి అభిమానుల్లో అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ పవర్ఫుల్ కాంబోను అత్యంత భారీ బ్జడెట్ పై వృద్ధి సినిమాస్ బ్యానర్ లో సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఎన్‌బికె111 టైటిల్ తో తెరకెక్కుస్తున్న ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. నవంబరు 7 తారీఖున ఈ సినిమాను పూజా కార్యక్ర మాలతో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నారు. మాస్ యాక్షన్ అంశాలతో పాటు సినిమా రెండు వేరు వేరు కాలాలకు చెందిన హిస్టారికల్ స్టోరీ అని చరిత్రను.. వర్తమానాన్ని ముడిపెడుతూ ఎపిక్ స్టోరీని రెడీ చేసినట్టు తెలుస్తోంది. ఒకరకంగా టైమ్ ట్రావెల్ లాంటి కథలా ఉంటుందని బాలయ్యను మునుపెన్నడు చూడని విధంగా పవర్ఫుల్ గా ఉండబోతుందట అందుకు తగ్గట్టే దర్శకుడు కొన్ని రోజుల క్రితం మొరాకోలో అనౌన్స్‌మెంట్ షూటింగ్ కూడా ఫినిష్ చేసాడు దర్శకుడు గోపీచంద్. టెక్నికల్ టీమ్ విషయంలోను ఈ సారి ఎక్కడ కంప్రమైజ్ కావడం లేదు మేకర్స్. ఈ సినిమాకు సీనిమాటోగ్రాఫర్ గా కాంతార కు పని చేసిన అర్వింద్ కశ్యప్ ను తీసుకున్నారు. ఇక సంగీత దర్శకుడిగా బాలయ్య ఆస్థాన వాయిద్యుడు తమన్ వర్క్ చేయబోతున్నారు. బాలయ్య కెరీర్ లో ఈ సినిమా బెస్ట్ వర్క్ ఫిల్మ్ అవుతుందని ఈ చిత్ర కథ తెలిసిన కొందరు టాలీవుడ్ సిర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.